RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



04 ఏప్రిల్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:261

# హైదరాబాద్‌లో

## అకాల వర్షాలకు గాను అధికారులు అప్రమత్తంగా ఉండాలి రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:**అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు.పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



**అందోల్ నియోజకవర్గం ఏప్రిల్ 3 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో, ఆహార భద్రత పథకంలో భాగంగా ఈరోజు అందోల్ -జోగిపేట పట్టణ కేంద్రంలోని, మార్కెట్ గంజిలో ఏర్పాటుచేసిన, సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు, సన్న బియ్యం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో, సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను, గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను, అందజేస్తామన్నారు, రాష్ట్రవ్యాప్తంగా, 2, కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు, ఒక కోటి 85 లక్షల, 696 మెట్రిక్ టన్నుల, సన్న బియ్యాన్ని ప్రతి కుటుంబంలోని సభ్యులకి, 6 కిలోల చొప్పున సన్నబియ్యంను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు, సంగారెడ్డి జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల ద్వారా, 3, లక్షల 78, వేల 728, తెల్లరేషన్ కార్డులు, అందులో 26 వేల 115, అంత్యోదయ కార్డులు, 100, అన్నపూర్ణ కార్డుల ద్వారా 12 లక్షల 32, 274, మంది సభ్యులకు సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు, ఆహార భద్రత కార్డు లోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకు 6 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోల చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, అందోల్ డివిజన్ ఆర్డిఓ పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, శ్రీనివాసులు, అంబదాసు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సురేందర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు,ఈ సమావేశంలో పాల్గొన్నారు...




## రాహుల్. సోనియా లతో తెలంగాణ బీసీ మంత్రుల భేటీ



న్యూఢిల్లీ పార్లమెంట్ హాల్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో లోక్ సభ ప్రతిపక్ష నేత ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ తో తెలంగాణ బిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ అనిల్ యాదవ్, విప్ లు అది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులు భేటి అయ్యారు.తెలంగాణ కుల గణన చేపట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన విషయాలు, బుధవారం ఢిల్లీ జంతర్, మంతర్ వద్ద బిసి సంఘాల దీక్ష తదితర అంశాలను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ తదితరులు వివరించారు.

## హెచ్ సియు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేతపై హైకోర్టు స్టే పిటిషన్ పై విచారణ ఏప్రిల్ 7 వరకు వాయిదా ..




హైదరాబాద్ ఏప్రిల్ 3 తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సియు)కు సంబంధించిన భూముల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. వర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగడంతో వందల మంది పోలీసుల బందోబస్తు మధ్య అక్కడ జేసీబీలతో చెట్లను తొలగిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. దీంతో కొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ భూముల వ్యవహారంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. హెచ్ సియు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేతపై స్టే విధించింది.ఈ పిటిషన్ పై విచారణ ఏప్రిల్ 7 వరకు వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు అక్కడ చెట్లు కొట్టివేయవద్దని ప్రభుత్వానికి ఆదేశించింది. అయితే, హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెట్లు కొట్టివేత కొనసాగుతుందని పిటీషనర్ తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి ఆధారాలు చూపించారు. అలాగే, ఆధారాలు కోర్టుకు సమర్పిస్తున్న విద్యార్థుల మీద కేసులు పెడుతున్నారని కోర్టుకు తెలిపారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**చంద్రాయాన్‌గుట్ట ప్రజాబలం ప్రతినిధి** :హైదరాబాద్, ఏప్రిల్ 03: నగరంలో కురుస్తున్న అకాల వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. నగరంలో గురువారం సాయంత్రం నుండి కురిసిన వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

గురువారం సాయంత్రం అధిక వర్షపాతం నేపథ్యంలో మేయర్ జోనల్ కమిషనర్ల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేసారు. ఇంజనీరింగ్ మరియు IRT వాహనాలు అలర్ట్ చేసి, వాటిని రంగంలోకి దింపినట్లు తెలిపారు. కూలిన చెట్లను %జుఎడణవీ% బృందాలు తొలగిస్తున్నాయన్నారు. శేరిలింగంపల్లి జోన్ లో రైల్వే అండర్ బ్రిడ్జి వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్న నేపథ్యంలో అక్కడ ప్రజలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారులను ఆదేశించారు. కూకట్ పల్లి జోన్ లో కూడా పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని మేయర్ జోనల్ కమిషనర్ ను ఆదేశించగా వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు మేయర్ కు వివరించారు. ఎల్ బి నగర్ జోన్ లో కూడా పిల్లలు వరద లో చిక్కుకుపోయినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వెంటనే పిల్లలను కాపాడాలని మేయర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసర మైతేనే బయటికి రావాలని, రోడ్డుపై నిలిచిన నీటిలో చిన్న పిల్లలు, వృద్ధులు వెళ్లకూడదని, మ్యాన్ హెూల్స్ తెరవ వద్దని మేయర్ ప్రజలను కోరారు. అత్యవసరమైతే జిహెచ్ఎంసి కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించడానికి ఇదే సరైన సమయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో అక్కడే నీటి సంరక్షణ గుంటలను (Rainwater Harvesting Pits) ఏర్పాటు చేయాలని మేయర్ సూచించారు.

ఖైరతాబాద్ జోన్: అన్ని నీరు నిలిచే ప్రాంతాలను వీడియో రికార్డ్ చేస్తున్నట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. ఇదే సూచనను మిగతా జోన్లకు మేయర్ అందజేశారు.

కుకట్ పల్లి జోన్: రైల్వేలకు సంబంధించిన కొన్ని ప్రాంతాల్లో నీటి నిలువ సమస్యలున్నాయని, అయితే రైల్వే అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించామని జోనల్ కమిషనర్ పేర్కొన్నారు.

చార్మినార్ జోన్: మలక్‌పేట్ వద్ద కొంత నీరు నిలిచినప్పటికీ, ప్రస్తుతం ట్రాఫిక్ సాధారణ స్థితికి వస్తోందని తెలిపారు.

ఎల్బీనగర్ జోన్: చంపాపేట్, సరూర్ నగర్ వద్ద సహజసిద్ధమైన భూస్థితి వల్ల కొంత నీటి నిల్వ ఏర్పడిందని, అయితే కొద్దిసేపటి తరువాత అది తగ్గిపోతుందని వివరించారు.

రక్షణ చర్యలు: మూసీనదివద్ద ముగ్గురు వ్యక్తులుచిక్కుకు పోవ డంతో, DRF బృందం రక్షణ చర్యలు చేప ట్టింది.ప్రస్తుతంరక్షణచర్యలు కొనసాగుతున్నాయి,త్వరలోపూర్తిస్థాయిలో పరిష్కారం అందించబడుతుందని అధికారులు తెలిపారు.

## ట్రంప్ అన్నంత పనిచేశారుగా...

వార్తా 5 లో

ప్రజాబలం

04 ఏప్రిల్ 2025 శుక్రవారం

# భారతీయ సమాజం తిరోగమిస్తున్నదా?

భూస్వామ్య, పితృస్వామిక వ్యవస్థకు మూలాధారమైన తిరోగామి హిందూత్వ విధానంపై ఆధారపడిన సమాజంలో నేడు మనమున్నాం. ఆ వ్యవస్థకు గుర్తులుగా ఉన్న అన్నిరకాల రుగ్మతలను, వివక్షలను, అసమానతలను పాలకవర్గాలు తమ రాజకీయ ప్రయోజనాలకు, ఆర్థిక దోపిడీకి వాడుకుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముండ్ల కంచెలా ఉన్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సీఐటీయూ తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నది. రాష్ట్రంలో నేటికీ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటిస్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్నచూపు చూస్తున్నారు. డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గర కూడా వివక్ష కొనసాగుతున్నది. ప్రత్యేకంగా కార్మికుడి సామర్థ్యం, హోదా నుండి కాకుండా వారి కులం ఆధారంగా గౌరవిస్తున్న అమానుష స్థితి ఉంది. 77 సం.ఏలు స్వాతంత్ర్యానంతరం కూడా పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇండ్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయం. దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, దళితులకు క్షవరం చేయని స్థితి, దసరా పండుగ సందర్భంగా దళితులను జమ్మి ఆకు తెంప నీయకపోవడం, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండపై వీరిని కూర్చోనీయకపోవడం, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు నిత్యకృత్యం. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 128 కులదురంహకార హత్యలు జరిగాయి. భువనగిరిలో అంబోజీ నరేష్‌ను హతమార్చారు. మంథనిలో మధుకర్‌ను కుల దురహంకారంతో అమానుషంగా అంతమొందించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసి ఊరేగించి అవమానపర్చారు. తుక్కుగూడ దళిత హెడ్‌మాస్టర్ రాములుపై మతోన్మాదులు రెచ్చిపోయి దాడి చేసి అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మతపరమైన దాడులు, విద్వేషపు అల్లర్లు కోకొల్లలు.

వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయ త్నిస్తున్నది. దేశ భక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని భగం చేస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అగ్ర నాయకత్వమే బహిరంగంగా ప్రకటించింది. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసే సమయంలోనే బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) రాజ్యాంగం, అంబేద్కర్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. వారు అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి భారత రాజ్యాంగంలో స్థానం లేకుండా పోయిందని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో పలు వ్యాసాలు రాశారు. మన దేశానికి ప్రస్తుత రాజ్యాంగం పనికిరాదన్నారు. ఇప్పుడు ఆరెస్సెస్ కనుసన్నల్లో పాలన చేస్తున్న బీజేపీ అదును చూసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నది. ఈ ప్రమాదాలను కార్మికవర్గం ప్రతిఘటించాలి! రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి!!భారత రాజ్యాంగం ఆర్టికల్-14, 16, 19 (1) (సి), 23, 24, 38, 41ల ద్వారా కార్మిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది. కార్మికుల సంక్షేమం, హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపర్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ప్రభుత్వరంగ సంస్థలను ఆధునిక దేవాలయాలతో పోల్చింది నాయకగణం. కానీ నేడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని సమాధి చేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, మూసివేయడం, వాటి ఆస్తులను నేషనల్ మానెటైజేషన్ పైప్‌లైన్ ద్వారా తెగనమ్మడం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి నిర్ణయాల వల్ల దళిత, గిరిజన, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నీరుగారుస్తున్నది. పేదలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కాలరాస్తున్నది. రిజర్వేషన్లకు పాతరేస్తున్నది. ఆర్టికల్-14కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. చట్టం ముందు అందరూ సమానమేననే భావనలకు తిలోదాకాలిచ్చింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించచూస్తున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నది. ఓ వైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నది.

జాతీయోద్యమ కాలంలోనూ, స్వాతంత్ర్యానంతర కాలంలోనూ భారతదేశంలో కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, అణచివేత, మూఢనమ్మకాలు, స్త్రీల హక్కులు, ఆర్థిక, సామాజిక దోపిడీ, పీడనల నుండి విముక్తి కోసం దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలతో పాటు వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు అశేష త్యాగాలు చేశారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాడారు. వారి పోరాటాలు, త్యాగాలు, వారు చేసిన కృషి ఫలితంగానే, నేడు ఆయా తరగతులకు కొన్ని హక్కులు, చట్టాలు, సౌకర్యాలు లభించాయి. ప్రజలను వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక విప్లవాత్మక మార్పులు సంభవించాయి. ఆ మహనీయులను స్మరించుకోవడానికి ప్రతి ఏడాది ఏప్రిల్ నెల ఓ ప్రత్యేకత చాటుతున్నది. అంటరానితనం, అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు, సామాజికవేత్తలు, విప్లవకారులు, దోపిడీ రహిత సమసమాజ స్థాపనను కాంక్షించే కార్మికోద్యమ నేతల వర్థంతులు, జయంతులు వరుసగా ఈ నెలలోనే రావడం విశేషం. అన్నిరకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి జీవితాంతం సమసమాజ స్థాపన లక్ష్యానికి కట్టుబడిన కార్మికోద్యమ నేత బిటి రణదివె వర్థంతి ఏప్రిల్ 6న, ఏప్రిల్ 10 భారత మహిళా కార్మికోద్యమ నేత కా.ఏ విమలా రణదివె జయంతి, ఏప్రిల్ 11న కుల వ్యవస్థ నిర్మూలనలతో పాటు మహిళా ఉద్ధరణ, హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావ్ ఫూలే జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, బానిసత్వంపై పదునైన ఆయుధాన్ని ఎక్కుపెట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. ఈ మహానుభావులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## రేషన్ షాపు వద్ద కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 3:**దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన ప్రవేశపెట్టిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నందుకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రేసన్ షాపు వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా నల్గొండ జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ పథకం దేశంలో ఎక్కడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్, గ్రామ నాయకులు, వైర్నేని లక్ష్మణ్, రేగుంట రాజయ్య, వేముల భాస్కర్, జుర్రు సురేష్, ముష్క పర్వతాలు, డీలర్ వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాతా,శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు





ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. గురువారం సాయంత్రం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మరక్షిత కార్యక్రమం అమలు తీరుపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటివరకు నమోదు చేసుకున్న గర్భిణులకు సంబధించిన వివరాలు, వారిలోని ప్రమాదకర ఆరోగ్య స్థితి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా అమ్మరక్షిత కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణులకు తగిన మందులను ఇవ్వాలన్నారు. అంగన్వాడిల ద్వారా గర్భిణులకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. ఏఎన్ఎం, ఆశాలు ఎప్పటికప్పుడు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.వైద్యులు ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి,జిల్లాలో గర్భిణుల,నవజాత శిశువుల మరణాలు లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్,సురేష్, సౌమ్య,రవీందర్ లు ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అక్క ప్రోగ్రాం లో భాగంగా ఫోక్స్ మరియు అత్యాచార బాధితులకు మేమున్నాం అంటూ భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**పోలీస్ అక్క ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో గతం లో ఫోక్స్ కేసు బాధితులు మరియు అత్యాచారానికి గురి అయిన బాధితులకు మేమున్నాం అని భరోసా కల్పిస్తూ భరోసా నిధుల నుండి అట్టి బాధిత మహిళలకు,మైనర్ ఆడ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.ఈ రోజు జిల్లా ఎస్పీ ముఖ్య కార్యాలయం లో మొత్తం 9 అత్యాచార మహిళా బాధితులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.

బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం,బాధిత మహిళలకు,పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా,వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఊమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు.మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని,కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు,పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అన్నారు.

గతంలో చిన్న చిన్న మనస్పర్థలతో దూరంగా ఉంటున్న కుటుంబాలకు బరోసా సిబ్బంది తో కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 50 కి పైగా కుటుంబాలని కలపటం జరిగింది. జిల్లాలో మహిళల భద్రత కోసం వారి వెన్నతో ఉంటూ షి టీమ్,బరోసా సిబ్బంది తో మహిళల భద్రత కోసం నిరంతరం జిల్లా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారు.

ముఖ్యంగా కోర్టు లో విచారణ లో ఉన్న పోక్సో మరియు అత్యాచార కేసులను నిరంతరం ఒక ప్రత్యేక పోలీస్ అధికారులతో ఎస్పీ సూచనలతో అపరాధులకు శిక్షలు పడేవరకు ప్రాసిక్యూషన్ అధికారుల సహాయంతో సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణ చేయటం జరుగుతుంది.దీని ఫలితంగా గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 9 కేసుల్లో నేర నిరూపణ అయ్యి దోషులకు శిక్షలు పడ్డాయి అని తెలియజేసారు. ఇటువంటి కేసుల పర్యవేక్షణ కోసం ఆదిలాబాద్ కోర్టు లో జిల్లా నుండి ఒక పర్యవేక్షణాధికారిని నియమించటం జరిగింది.జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు చాలా తగ్గుముఖం పట్టాయని అన్నారు.

కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఎస్పి తో పాటు భరోసా ఇన్చార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్, భరోసా సిబ్బంది జ్యోతి,శిరీష,స్వప్న, సుమలత పాల్గొన్నారు

## రాహు కేతు దోష పూజలు నిర్వహించుకున్న సినీ నటి పూజ హెగ్డే



శ్రీ కా ళ హ స్తి
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమా నిత్య రాహు కేతు దోష నివారణ పూజలను సినీ నటి పూజ హెగ్డే కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. గురువారం సహస్ర లింగం వద్ద 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు

## మానసిక వైకల్యం తొలగించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ప్రత్యేక శిక్షణతో ఆటిజం గల పిల్లలలో విశేష పురోగతి,జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



ఆటిజం (సాధారణ పిల్లలలా లేకపోవడం) ఎఆఊఆ, మోటార్ స్కిల్స్ అలశ్యం వంటి సమస్యలు వున్న పిల్లలు ఆఎఅ సెంటర్ ద్వారా సాధారణ జీవితానికి చేరుకోని శారీరక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి జి రాజకుమారి గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆటిజం సెంటర్ ను సందర్శించి పిల్లల ఎదుగుదల గురించి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆటిజం సంబంధిత వైకల్యాలపై ప్రత్యేక శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే ఈ పిల్లలు సాధారణ జీవనానికి దగ్గర అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఆటిజం కలిగిన పిల్లలకు స్పీచ్ తెరపి, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆఎఅ సెంటర్ ద్వారా శిక్షణ పొందుతూ శారీరిక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి విధానాల ద్వారా వీరు సామాజికంగా మేలిమి మార్పులు సాధించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన చాలా మంది పిల్లలు స్కూల్‌కు వెళ్ళే స్థాయికి చేరుకోవడం, స్వతంత్ర జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, ఇతరులతో మెలగడం వంటి అనేక అంశాలలో పురోగతి సాధించారు.

## పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది: పరిటాల సునీత సంచలన ఆరోపణలు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉందని అన్నారు. పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని గుర్తు చేశారు. ఇవాళ టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలని వ్యాఖ్యానించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 45 మందిని హత్యకు గురయ్యారని ఆరోపించారురాప్తాడులో తోపుదుర్తి సోదరులు ముఠా కక్షలను రెచ్చగొడుతున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని విమర్శించారు"తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి ఈ కుట్రలో భాగస్వామ్యం కావొద్దని కనుముక్కల ఉమ, గంగుల భానుమతికి విజ్ఞప్తి చేస్తున్నా... ఇప్పటికే మన మూడు కుటుంబాలు ఫ్యాక్షన్ కారణంగా చాలా నష్టపోయాయి. మనం కోలుకోవడానికి చాలా సమయం పట్టింది... ఇప్పుడు మళ్లీ తోపుదుర్తి సోదరులు ఫ్యాక్షన్ ఉచ్చులోకి లాగడానికి ప్రయత్నిస్తున్నారు

# గనుల తవ్వకం పర్యావరణానికి నష్టమే!

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలిపోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం. భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతేకాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. జీవవైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం.ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.

# రోగనిరోధకశక్తిలో సి విటమిన పాత్ర

ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, దాని ఆరోగ్యప్రయోజనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం మరియు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.విటమిన్ సి విస్తృత ప్రయోజనాలలో.. రోగనిరోధకశక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్లరక్తకణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయపడతాయి. అంతేకాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి. కొలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కొలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తనాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాసనాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది. జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

# ధీరోదాత్త వనిత సునీత

ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్. ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది. ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగస్టు 1998లో శిక్షణ మొదలైంది. తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సూల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది.

అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు.

జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్‌డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది. వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి.

అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. ఈ కోర్సును ఎంచుకునేటప్పుడు, భారతదేశంలో ఈ కెరీర్ మార్గాన్ని అనుసరించే అమ్మాయిలకు పరిమిత అవకాశాలు ఉన్నందున, ప్రొఫెసర్లు ఆమెను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయితే, చావ్లా ఇదే తాను నిర్ణయించుకున్న అంశమని పట్టుబట్టారు. భారతబాలికలకు సైన్స్ విద్య అవకాశాలను అందించడం పట్ల చావ్లాకు ఎంతో మక్కువ ఉండేది. ఆమె వ్యోమగామిగా ఉన్న సమయంలో కల్పన చదువుకున్న బడి పిల్లలకు నాసా సంస్థ సమ్మర్ స్పేస్ ఎక్స్‌పీరియన్స్ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది. 1998 నుండి ప్రతి సంవత్సరం, ఆ స్కూల్ ఇద్దరు బాలికలను హ్యూస్టన్‌లోని ఫౌండేషన్ ఫర్ ఇంటర్నేషనల్ స్పేస్ ఎడ్యుకేషన్ యునైటెడ్ స్పేస్ స్కూల్‌కు పంపేది. కల్పన ఆ బాలికలను తన ఇంటికి భారతీయ విందుకు ఆహ్వానించేది.

కల్పనా చావ్లా కొలంబియా అంతరిక్ష షటిల్ (1997) నుండి అనేక ప్రయోగాలను నిర్వహించింది. వాటిలో సూక్ష్మగురుత్వాకర్షణలో మొక్కల పునరుత్పత్తిని అధ్యయనం చేసే ప్రాజెక్టులు, అంతరిక్షంలో పదార్థాలు ఎలా ప్రవర్తిస్తాయో అధ్యయనం చేయడం వంటివి ఉన్నాయి. అదనంగా, చావ్లా రోబోటిక్ ఆర్మ్ ఉపయోగించి స్పార్టాన్ 201 అనే ఉపగ్రహాన్ని మోహరించారు.

ఇది సూర్యుని బయటి పొర అయిన కరోనాను అధ్యయనం చేయడానికి ఉద్దేశించబడింది. 2003లో, స్పేస్‌షటిల్ కొలంబియా విపత్తులో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు సిబ్బందిలో కల్పన ఒకరు. అయితే, చావ్లా వారసత్వం కొనసాగుతోంది. ముఖ్యంగా, ఆమె ప్రతిభ, కృషి భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా యువత అంతరిక్షయానంలో కెరీర్లను పరిగణించేలా ప్రేరణ నిచ్చింది.

# జగన్ లో ఎంత మార్పో....

విజయవాడ, ఏప్రిల్ 3, అధికారంలో ఉన్నప్పుడు జగన్ కార్యకర్తల్ని, స్థానిక నేతల్ని పెద్దగా పట్టించుకోలేదనే ఆరోపణ ఉంది. దానికి ఆయన ప్రవర్తనే ప్రత్యక్ష సాక్ష్యం. లోకల్ లీడర్స్ తో పెద్దగా కలిసేవారు కాదు జగన్, ఆ మాటకొస్తే మంత్రులకు కూడా అపాయింట్ మెంట్లు దక్కేవి కావు, ఇక ఎమ్మెల్యేల సంగతి సరేసరి. జగన్ అపాయింట్ మెంట్ దొరకాలంటే ఎమ్మెల్యేలు రోజుల తరబడి తాడేపల్లి ప్యాలెస్ ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జగన్ అధికారం కోల్పోయాక పరిస్థితిలో మెల్ల మెల్లగా మార్పులొస్తున్నాయి. జగన్ కోటరీ ఒక్కొక్కరే దూరం జరిగారు. అధికారంలో ఉన్నప్పుడు గొంతు చించుకున్నవారు కూడా సైలెంట్ అయ్యారు. చివరకు మిగిలింది కార్యకర్తలు, స్థానిక నాయకులే. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీకి లాయల్ గా ఉన్నవారు వైసీపీ పరువు కాపాడారు. అందుకే వారికి రేపు తాడేపల్లిలో ప్రత్యేకంగా అపాయింట్ మెంట్ ఇచ్చారు జగన్.రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవాన్ని తప్పించుకుంది. గతంలో ఆయా సీట్లన్నీ వైసీపీకి చెందినవే. అయితే వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా, వైసీపీకి కాస్త అనుకూలంగా ఫలితాలొచ్చాయి. దీంతో జగన్ కి తత్వం బోధపడింది. తాను ఇన్నాళ్లూ దూరం పెట్టిన కార్యకర్తలు, స్థానిక నేతలే తనను వదిలిపెట్టలేదని అర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు తన చుట్టూ కోటరీగా తిరిగిన వాళ్లు, రాజ్యసభ స్థానాలు, ఎమ్మెల్సీలు తీసుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారనే విషయం స్పష్టమైంది. దీంతో జగన్ లో మార్పు మొదలైంది. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అంటూ ఆమధ్య ట్వీట్ వేసిన ఆయన, తాజాగా స్థానిక నాయకులతో ప్రత్యేకంగా మీటింగ్ పెట్టారు. పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను స్వయంగా కలుస్తానని కబురు పంపించారు జగన్. వారందర్నీ తాడేపల్లికి పిలిపిస్తున్నారు.వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశానికి అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు సంబంధించి 8 నియోజకవర్గాల్లోని వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు హాజరవుతారు. వీరందరికీ జగన్ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తారట. అందరితో మాట్లాడి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అడిగి తెలుసుకుంటారట.

ఈ మార్పు సరిపోదు జగనూ..

జగన్ లో మార్పు మొదలవడం మంచిదే, కానీ ఈ మార్పు సరిపోదు. అప్పట్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ని పొరుగు రాష్ట్రం నేతలంటూ ఎగతాళి చేసిన జగన్.. అధికారం పోయాక తాను బెంగళూరులో ఎందుకు తలదాచుకుంటున్నారో చెప్పాల్సి ఉంది. కానీ జగన్ ఇప్పుడు అసలైన పొలిటికల్ టూరిస్ట్ లా మారిపోయారని సోషల్ మీడియాలో కౌంటర్లు పడుతున్నాయి. ఎప్పుడో ఎక్కడో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే మాత్రం పరామర్శలకు వస్తున్నారనే ఆరోపణ కూడా ఉంది. కానీ ఈసారి లోకల్ లీడర్స్ కోసం బెంగళూరు నుంచి జగన్ వస్తున్నారు. ఇది మెచ్చుకోవాల్సిన విషయమే. కానీ ఈ మార్పు సరిపోదు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన కళ్లకు గంతలు కట్టి ఆడించింది కోటరీయేనని ఆ పార్టీ నేతలు కొందరు బలంగా నమ్ముతున్నారు. ఆ గంతలు ఆయన విప్పుకోవాలి. ప్రజల మధ్యకు వచ్చినప్పుడే ఏదైనా ఫలితం ఉంటుంది. అది కూడా కూటమి చేసే తప్పుల్ని బట్టే ప్రజలు జగన్ దగ్గరకు చేరతారనే విషయాన్ని మరింతగా అర్థం చేసుకోవాలి. పాలనలో కూటమి సక్సెస్ అయితే నాలుగేళ్ల తర్వాత కూడా ప్రజలకు జగన్ అవసరం ఉండదు.

# మహారాణిపేటలో మాక్ డ్రిల్

విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ,గుంటూరు పిలుపు మేరకు, విశాఖ మహారాణిపేట తహశీల్దార్ ఆధ్వర్యంలో జబ్బర తోట, చంగల్ రావు పేట, మత్యకార గ్రామంలో బుధవారం విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో తుఫానులు, అగ్ని ప్రమాదాలు, భవనాలు కూలినపుడు తీసుకోవల సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించబడింది. మాక్ డ్రిల్లో అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్, , మెడికల్, జీవీఎంసీ, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు-భవనాలు, ప్రజారో గ్య శాఖల భాగస్వామ్య అధికారు లు పాల్గొన్నారు. 200 మంది అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, విపత్తు సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యల గురించి స్పష్టమైన అవగా హన కల్పించబడింది. అధికారుల సూచనలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయోగాత్మక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

## భారీ వర్షానికి కూలిన వృక్షం

హైదరాబాద్ గాలి వానతో కూడిన భారీ వర్షానికి ఖైరతాబాద్ నుండి పంజాగుట్ట వైపు వెళ్లే రహదారిపై ఓ భారీ వృక్షం కూలి కారుపై పడింది. ప్రమాదంలో ప్రాణాపాయం చోటు చేసుకోకపోయినా ఖైరతాబాద్ పంజాగుట్ట రహదారి పై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సంఘటన స్థలానికి ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ జోయల్ డేవిడ్ చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వృక్షాన్ని తొలగించే పనులు డిఆర్ఎస్ బృందం వేగవంతంగా చెట్టును కట్ చేసి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# సోషల్ మీడియాలో ప్రచారానికి హద్దే లేదా

రాజమండ్రి, ఏప్రిల్ 3, నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్టుంది ప్రస్తుత రాజకీయాలు. సోషల్ మీడియా జనరేషన్‌లో పాలిటిక్స్ మరింత దారుణంగా ఉంటున్నాయి. పాస్టర్ ప్రవీణ్ పగడాల డెత్ కేసులో ఎంత రచ్చ జరిగిందో అంతా చూస్తున్నారు. సీసీఫుటేజ్‌లో చిన్న అనుమానం కూడా లేదు. ప్రవీణ్ ఒంటిపై దాడి జరిగిన ఆనవాళ్లు కూడా లేవు. కత్తి పోట్లు, దెబ్బలు, విష ప్రయోగం.. గట్రా ఎలాంటి డౌట్ లేదు. కానీ, చంపేశారు.. చంపేశారు.. అంటూ సోషల్ మీడియాలో విష ప్రచారం చేశారు. సొసైటీలో మత చిచ్చు రగిల్చే ప్రయత్నం చేశారు కొందరు. ఈ తరహా ప్రచారం వెనుక ఓ పార్టీ ప్రోద్బలం ఉందనే ఆరోపణ ఉంది. ఆ పార్టీ అనుకూల వర్గీయుల నుంచే ఎక్కువగా రెచ్చగొట్టే పోస్టులు, కామెంట్లు వచ్చాయని పోలీసులు గుర్తించారు. వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకూ సిద్ధమవుతున్నారు. చనిపోయింది పాస్టర్ కాబట్టి.. ఎలా చనిపోయారో తెలీటం లేదు కాబట్టి.. చంపేశారు అంటే సరిపోతుందా? సున్నితమైన అంశం కావడం తమకు కలిసి వస్తుందని అనుకుంటున్నారా? కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు ఇంతలా రెచ్చగొట్టాలా? మతం రంగు పులిమేసి.. జనాల్లో విద్వేషాన్ని రగిలిచ్చి ఏం చేయాలనుకున్నారు? ఆ వేడిలో రాజకీయ పబ్బం గడుపుకునే వ్యూహం పన్నారా? మరీ, ఇంతటి ప్రమాదకరమైన క్రీడ ఆడటం కరెక్టేనా? హైదరాబాద్ నుంచి కొవ్వూరు వరకు.. దారి పొడవునా గంటల తరబడి సీసీకెమెరా ఫుటేజ్ దొరికింది కాబట్టి సరిపోయింది. లేదంటే పోలీసులు చెప్పిన విషయాల్ని అంత ఈజీగా ఎవరైనా నమ్మేవాళ్లా? పాస్టర్ ప్రవీణ్ పగడాల విజయవాడ చేరుకోవడం.. అక్కడ పార్కులో సేద తీరడం.. అప్పటికే ఆయన బుల్లెట్ బండి హెడ్‌లైట్ పగిలిపోయి ఉండటం.. చాలా నీరసించి ఉండటం.. ఆ తర్వాత దారి మధ్యలో లిక్కర్ కొనడం.. ఇలా మినిట్ టు మినిట్ కంప్లీట్ సీసీఫుటేజ్ బయటపెట్టారు ఏపీ పోలీసులు. అవన్నీ చూశాక కానీ.. ప్రవీణ్‌ది హత్య కాకపోవచ్చు.. యాక్సిడెంటో, అస్వస్థత వల్లో చనిపోయి ఉండొచ్చు అని ప్రజలు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. ఒకవేళ ఆ సీసీకెమెరా దృశ్యాలు లభించి ఉండకపోయి ఉంటే..? ప్రవీణ్‌ను చంపేశారని ప్రజలకు ఫిక్స్ చేసేవారే కదా? సోషల్ మీడియా రచ్చ ఇప్పట్లో ఆగి ఉండేదా? క్రిష్టియన్లకు మిగతా వర్గాలకు మధ్య చిచ్చు పెడితే.. రాష్ట్రం మతాల వారిగా విడిపోతే.. అది అందరికీ నష్టమే కానీ ఎవరికీ లాభం కాదు. చివరికి ఆ పార్టీకి కూడా. అందరికీ అన్ని వర్గాల మద్దతు కావాల్సిందేగా. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు? ఇప్పుడే కాదు గతంలోనూ ఇలాంటి డైవర్ట్ పాలిటిక్స్ చూశాం. వివేకానందరెడ్డిని గొడ్డలితో అతి దారుణంగా తల నరికి చంపారు. ఆయన డెడ్‌బాడీ రక్తపు మడుగులో పడి ఉంది. ఆ స్పాట్ చూస్తే చిన్నపిల్లాడైనా చెప్పేస్తాడు అది హత్య అని. కానీ, గుండెపోటు అని ప్రకటించి చావు తెలివితేటలు చూపించారు కొందరు. అలా కొన్నిగంటల సేపు మాత్రమే బుకాయించ గలిగారు. నిజం బయటకు రాకుండా సమాధి చేయలేక పోయారు. ఆ కేసుతో సంబంధం ఉన్న వాళ్లంతా ఇటీవల వరుసగా చనిపోతుండటం.. హత్యా రాజకీయాలు ఇంకా ఆపలేదనే అనుమానాన్ని బలపరుస్తోంది. వివేక కేసులో హత్యను గుండెపోటుగా చిత్రీకరిస్తే.. పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి సెన్సిటివ్ కేసులో మర్డర్ ముసుగు వేసే ప్రయత్నం పక్కా ప్లాన్డ్‌గా జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ దిశగా కూడా పోలీసుల విచారణ కొనసాగుతోంది. అదే నిజమని తేలితే సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# విజయనగరంలో వైసీపీ ఖాళీ...?

విజయనగరం, ఏప్రిల్ 3,ఉమ్మడి విజయనగరం జిల్లాలో టీడీపీ మరింత పుంజుకుంటోందా? అంటే అవుననే తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలలోపు వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుందా? అంటే కూడా అవుననే సమాధానం వినిపిస్తోంది.కురుపాం నుంచి ఎస్ కోట నియోజకవర్గం వరకూ ఎక్కడ చూసినా రాజకీయ వలసలు షరా మాములుగా మారిపోయాయి. మరీ ముఖ్యంగా 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డానికి కష్టించి పని చేసిన హార్డ్ కోర్ ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ కూడా ఇప్పుడు సైకిల్ బెల్లు కొట్టడానికి రెడీ అంటే రెడీ అంటున్నారట.ఒక్కో ఏరియాలో ఫలానా కావాలన్న షరతులు పెట్టకుండానే ఫ్యాన్ వదిలి సైకిలెక్కుతున్నారట. దీనంతటికీ కారణమేంటని చూస్తే.. అందరి నుంచి దాదాపు ఒకటే మాట వినిపిస్తోందట. ఇన్నాళ్ల పాటు రెక్కలు ముక్కలు చేసుకుని పార్టీని అధికారంలోకి తెస్తే.. తమకు మిగిలింది ఏదీ లేదని వీరంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఆ మాటకొస్తే ఫ్యాను రెక్కలు ముక్కలయ్యాయి.. మీ కంటికి కనిపించడం లేదా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారట. ఇన్నాళ్ల పాటు జగన్ని నమ్ముకున్నందుకు తాము నట్టేట మునిగామనీ అంటున్నారట. ఆ పార్టీలాగే తమ జీవితాలు కూడా అలాగే ఛిన్నాభిన్నమై పోయిందనీ వీరంతా గుర్రుగా ఉన్నారట. దీంతో టీడీపీ, జనసేనకు జై కొడుతున్నారట.మరీ ముఖ్యంగా పార్వతీపురం, బొబ్బిలి మున్సిపాల్టీల్లో అయితే అవిశ్వాసానికి సైతం సిద్ధమయ్యారంటే ఫ్యాను పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చని అంటున్నారు. బొబ్బిలి మున్సిపాల్టీలో ఇప్పటికే ఒక తిరుగుబాటు మొదలైందట. అవిశ్వాస తీర్మానం పెట్టడమే ఆలస్యమట.స్వయంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఫోన్ చేసి బుజ్జగించినా కుదరదని తెగేసి చెబుతున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. గతంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో చేరాలంటే ఆయా ప్రాంతాల్లో పట్టున్న నాయకులతో రాయబారం నడిపించాలి. అదే ఇప్పుడు ఇందుకు రివర్స్ లో ఉందట వ్యవహారం. ఎవరూ ఏమీ అడక్కుండానే.. మేమే వచ్చేస్తున్నాం.. వద్దనకండి ప్లీజ్ అంటూ సైకిల్ బెల్ వారంతట వారే మోగిస్తున్నారట. చోటా మోటా నాయక గణం తమంత తాముగా వెళ్లి.. కూటమి పార్టీల కండువాలు కప్పేసుకుంటున్నారట.ఇక నెల్లిమర్ల నియోజకవర్గంలో అయితే వైసీపీని ఎప్పుడు ఖాళీ చేద్దామా? అన్నట్టుందట ఇక్కడి జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి జోరు. వారానికి కనీసం రెండు మూడు గ్రామాల వైసీపీ కార్యకర్తలను తమ గ్లాసు పార్టీలో చేర్పించందే నిద్రపోవడం లేదట ఎమ్మెల్యే మాధవి. భవిష్యత్తులో తమకు పదవులు వచ్చినా రాకపోయినా.. వైసీపీ అనేది ఉండకూడదు. ఎటు నుంచి ఎటు చూసినా జనసేన మాత్రమే కనిపించాలన్నంత కసితో పని చేస్తున్నారట ఈ మహిళా ఎమ్మెల్యే.అయితే జిల్లా కేంద్రంలో పరిస్థితి కాస్త భిన్నంగా ఉందంటున్నారు. కోరి వస్తామన్నా చేద్దాం-చూద్దాం అంటూ దాట వేస్తున్నారట ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు. వైసీపీలో అవినీతి మరక అంటని వారిని మాత్రమే తీసుకుంటున్నారట. ఇప్పటికే వైసీపీకి చెందిన కార్పొరేటర్లు వస్తామనీ.. కార్పొరేషన్ను టీడీపీ పరం చేస్తామని బంపరాఫర్లు ప్రకటిస్తున్నా.. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వద్దంటే వద్దంటున్నారట. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరికి అధికారం ఇస్తే.. వారే పరిపాలించాలని హితబోధ చేస్తున్నారట. అందులోనూ ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకుంటే నష్టం తమకేనని.. వారిస్తున్నారట. దీంతో తండ్రి మాట జవదాటలేక మున్సిపల్ ఎన్నికలు వచ్చే వరకూ వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారటు ఎమ్మెల్యే.ఇక ఎస్ కోట, చీపురుపల్లి, సాలూరు, గజపతినగరం, కురుపాం నియోజకవర్గాలలో చేరికల పరంపర ఒక రేంజిలో కొనసాగుతోందట. రోజుకో నియోజకవర్గంలో భారీ స్థాయిలో చేరికలు కనిపిస్తున్నాయట. గ్రామాలకు గ్రామాలు సైకిల్ కి సై అంటున్నాయట. దీంతో వైసీపీ లీడర్లు బయటకు రావడానికే తటపటాయించాల్సి వస్తోందట. పార్టీ ఖాళీ అవుతుంటే ఇటు చూస్తూ ఊరుకోలేక, అటు అధినేతకు చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారట. ఏది ఏమైనా.. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వచ్చే నాటికి ఈ ప్రాంతాల్లో వైసీపీ దాదాపు ఖాళీ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయట.

# విజయవాడ రైతు బజార్ ను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహ

వినియోగాలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్ నిర్వహిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తనిఖీలలో భాగంగా ఈరోజు ఆటోనగర్ ంఖఎఅఅ లో ఉన్న రైతు బజార్ ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు... అధికారులతో కలిసి ప్రతి షాప్ ను షాపులో ఉన్న సరుకులను పరిశీలించారు... వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. రైతు బజార్లో ఉన్న బియ్యం షాప్ లో బియ్యం పరిశీలించి, 26 కేజీల గల బియ్యం బస్తాలు దాదాపు 204 బియ్యం బస్తాలను రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.. ప్రభుత్వం రైతు బజార్లలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బజార్ల నిర్వహణపై మరింత కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు నాణ్యమైన ఉత్పత్తులు పొందేలా అన్ని చర్యలు కొనసాగుతాయి.

# విస్తరణ మరింత ఆలస్యం...

హైదరాబాద్, ఏప్రిల్ 3,తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీలో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిగవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్‌జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, వాటికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సామాజికవర్గాల వారీగా కూడా పలువురు నేతలు ఢిల్లీలో లాబీయింగ్‌ను తీవ్రతరం చేశారు. ఇప్పటివరకు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వట్టిక శ్రీహరి, వివేక్ పేర్లు ఖరారైనట్లు ప్రచారం జరిగినా, రాహుల్ అభ్యంతరంతో ఈ జాబితాలో మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తున్నాయి.సీనియర్లు, సామాజిక అంశాలు, జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలు తెరపైకి రావడంతో విస్తరణ జరగడం అనుమానంగా మారింది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో, ఈ రోజు మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలో కీలక నిర్ణయాలు జరిగే అవకాశం ఉంది.

# సినిమాల్లోకి దువ్వాడ...

శ్రీకాకుళం, ఏప్రిల్ 4,దువ్వాడ శ్రీనివాస్-మాధురి.. ఏ తెలుగు న్యూస్ ఛానెల్ చూసినా, యూట్యూబ్ ఛానెల్ చూసినా వీరిద్దరి సందడి అంతా ఇంతా కాదు. మాధురి ఎపిసోడ్ కి టాప్ రేటింగ్స్ రావడంతో అప్పట్నుంచి ఆమెను మీడియా నీడలా అనుసరిస్తోంది. మాధురిని ఆకాశానికెత్తేయడం, ఆమెను హీరోయిన్ లా ఉన్నారని అనడం, అందులోనూ నగ్మాతో పోల్చడం.. ఆమెతో క్యాట్ వాక్ చేయించడం, పాటలు పాడించడం, డ్యాన్స్ చేయించడం.. అబ్బో ఇలాంటి సీన్స్ ఇంటర్వ్యూల్లో చాలానే ఉన్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సినిమా ఎంట్రీ విషయంపై మరోసారి క్లారిటీ ఇచ్చారు మాధురి.మాధురికి చాలా క్వాలిఫికేషన్లు ఉన్నాయని పొలిటీషియన్, వుమన్ ఎంటర్ ప్రెన్యూర్, ఇన్ ఫ్లూయెన్సర్, ఫైర్ బ్రాండ్.. ఇలా చాలా ఉన్నాయని, సినిమా హీరోయిన్ కూడా అందులో యాడ్ అవుతోందని యాంకర్ ఆమెను పొగడ్తల్లో ముంచెత్తారు. మాధురి కూడా తనకు చిన్నప్పటినుంచి యాక్టింగ్ అంటే ఆసక్తి ఉందని చెప్పుకొచ్చారు. అంతే కాదు, గతంలో తనకు టైమ్ దొరకలేదని, ఛాన్స్ దొరకలేదని.. టైమ్ వచ్చినప్పుడు అది కూడా జరుగుతుందని చెప్పుకొచ్చారు మాధురి.మాధురి తనకు సినిమాల్లోకి వెళ్లాలనుంది అని అనగానే, పక్కనే ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ఊరుకుంటారా..? ఆయన కూడా మాధురి టాలెంట్ ని బయటపెట్టారు. పాటలు పాడటం కంటే కంటే ఆమె డ్యాన్స్ బాగా చేస్తుందని చెప్పుకొచ్చారు. భరతనాట్యంలో ఆమెకు ప్రవేశం ఉందన్నారు. నెమలికి నేర్పిన నడకలివీ అనే పాటతోపాటు, చాలా పాటలకు ఆమె అద్భుతమైన పర్ఫామెన్స్ ఇస్తుందన్నారు. గతంలో దువ్వాడ కూడా మాధురిని అడిగి మరీ కొన్ని పాటలకు డ్యాన్స్ వేయించుకునేవారట.దువ్వాడ శ్రీనివాస్ తనకు సీనియర్ ఎన్టీఆర్ అంటే ఇష్టమని, ఆయనే తనకు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ఆయన సినిమాల్ని తాను చూస్తుంటానని, హోమ్ థియేటర్లో ఆయన సినిమాలు చూస్తానన్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ సినిమాలకు తాను థియేటర్లకు వెళ్తుంటానన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ని కూడా తాను అభిమానిస్తానని, అయితే తాను సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్ అని చెప్పుకొచ్చారు దువ్వాడ. కార్ లో సీనియర్ ఎన్టీఆర్ పాటలు పెట్టుకుంటారని, అప్పుడప్పుడు ఆ పాటలకు అర్థాలు తనకు చెబుతుంటారని కోరస్ ఇచ్చారు మాధురి.శ్రీనివాస్ కి కూడా సినిమాలంటే బాగా ఇష్టం. ఆమధ్య మాధురి నిర్మాతగా ఆయన ఒక షార్ట్ ఫిల్మ్ లో కూడా నటించినట్టు వార్తలొచ్చాయి. నటించిన వీడియోలు కూడా బయటకొచ్చాయి. ఇక మాధురి కూడా తన యాక్టింగ్ పెర్ఫామెన్స్ ని వెండితెరపై చూపించాలనుకుంటున్నారు. ఫైనల్ గా వీరిద్దరూ హీరో హీరోయిన్లుగా నటించే అవకాశం ఉందేమోనని అనిపిస్తోంది. దువ్వాడ-మాధురి కాంబినేషన్ ఇప్పటికే బుల్లితెరపై, యూట్యూబ్ లో సూపర్ హిట్ అయింది. వీరి ప్రోగ్రామ్ లకు మంచి ప్రేక్షకాదరణ ఉంది. ఇక వీరు సినీరంగంలోకి వెళ్తే జనాల రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. షార్ట్ ఫిల్మ్ ల వరకు ఓకే, వెండితెరపై కనపడాలంటే అది కాస్త ఖర్చుతో కూడుకున్న పని, దానికి దువ్వాడ సిద్ధపడతారా..? మాధురి తెరంగేట్రానికి తానే నిర్మాత అవుతారా..? వేచి చూడాలి.

# దేవాదాయశాఖలో ఇంటి దొంగలు

విజయవాడ, ఏప్రిల్ 3, విజయవాడలో దేవాదాయ శాఖ భూములతో బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టిన ఘటన వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున ఉన్న దాదాపు ఆరెకరాల భూమి అన్యాక్రాంతమైనా? దేవాదాయ శాఖ అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇవే భూములకు నకిలీ పత్రాలను సృష్టించి వందల కోట్లకు బ్యాంకుల్ని మోసం చేశారు. దేవాదాయ శాఖకు దానపత్రం రాసిన భూములు అన్యాక్రాంతం అవుతున్నా వాటిని రక్షించేందుకు చర్యలు చేపట్టకపోవడం వెనుక దేవాదాయ శాఖ బాధ్యతలు చూసిన మాజీ మంత్రి హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి.విజయవాడ పటమటలో ఉన్న గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్ట్ భూములు ఉన్నాయి. భూముల్ని దానం ఇచ్చిన దాతల కుటుంబానికి చెందిన మూడో తరం వారసులు భూముల విలువ పెరగడంతో అవి కుటుంబ ఆస్తులంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. ఆ భూముల్ని అమ్ముకోడానికి అనుమతివ్వాలని న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ క్రమంలో భూములను దానం ఇచ్చిన సమయంలోనే వాటిని ధర్మకార్యక్రమాలలో దేనికి వినియోగించాలో స్పష్టం చేస్తూ రాసిన దాన పత్రం వెలుగు చూసింది. నగరం మధ్యలో ఉన్న వందల కోట్ల ఖరీదు చేసే ఈ భూమిని కాజేయడానికి కొన్నేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో దేవాదాయ శాఖకు సారథ్యం వహించిన మంత్రి అండతో భూముల్ని అమ్మేసే స్కెచ్ వేశారు. అంతకు ముందే ఇవే భూములపై ఓ జాతీయ బ్యాంకులో రుణాన్ని కూడా తీసుకున్నారు. ఈ క్రమంలో 2023లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా గోవిందరాజులు ఈనాం ట్రస్ట్ భూముల వ్యవహారంపై 2023లో మచిలీపట్నం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈవో బి.సుబ్బారావు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక వెలుగు చూసింది.పబ్లిక్ ట్రస్ట్‌కు సంబంధించిన భూమిని ప్రైవేట్ ట్రస్టుగా భావిస్తూ ట్రస్టీ ఎప్పుడూ భూమికి యజమాని కాలేదని గతంలో సుప్రీం కోర్టు, హైకోర్టులు స్పష్టం చేశాయని, ఆ తీర్పులకు విరుద్ధంగా కింది కోర్టులు ఇచ్చిన డిక్రీలను అడ్డం పెట్టుకుని భూముల్ని అమ్మే ప్రయత్నాలు చేయడంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ట్రస్టు నిర్వహిస్తోన్న ట్రస్టీ దేవాదాయ చట్టం సెక్షన్ 30/87 ప్రకారం ఆస్తులను కాపాడలేకపోవడంతో చర్యలు తీసుకోవడంతో పాటు వారిని ట్రస్ట్ కార్యక్రమాల నుంచి తొలగించి వేరేవారిని నియమించడంతో పాటు ట్రస్ట్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలని సిఫార్సు చేశారు.విజయవాడ నగరంలో ఉన్న దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కావడంపై హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవల విజయవాడ కనకదుర్గ దేవస్థానం భూముల్ని 50 ఏళ్లకు లీజుకిచ్చే అంశం వెలుగు చూసింది. ఈ క్రమంలోనే విజయవాడలో వందల కోట్ల దేవాదాయ శాఖ ఆస్తులు పరాధీనమైన వైనం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. దేవాదాయ భూములను కాపాడాలని పోరాడుతున్న వారు వీటిని వెలుగులోకి తెస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వంతో ఖరీదైన భూముల వ్యవహారంలో ఉదాసీనత బయటపడింది. సామాజిక, దైవిక కార్యక్రమాలకు చెందిన భూములను కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే పటమటలో ఉన్న గోవిందరాజు ట్రస్టు ఈనాం భూముల్ని చూపి జాతీయ బ్యాంకులో రూ.100కోట్ల రుణం తీసుకోవడం గతంలోనే వెలుగులోకి వచ్చింది. ఏపీకి చెందిన జాతీయ బ్యాంకు మరో బ్యాంకులో విలీనమైన తర్వాత ఈ వ్యవహారం పూర్తిగా మరుగున పడిపోయింది. అసలు వడ్డీలతో కలిపి ఈ మోసం విలువ రూ.200కోట్లు వరకు ఉంటుందనే ఆరోపణలు ఉన్నాయి.గోవిందరాజు వంశానికి చెందిన వారు తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన పటమటలోని సర్వే నెంబర్ 91/2లోని 5,92 ఎకరాల స్థలాన్ని గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టుకు దానం చేశారు. రిజిస్టర్డ్ డీడ్ ప్రకారం భూమిని జాగ్రత్తగా కాపాడాలని, ఈ భూమి ద్వారా వచ్చే ఆదాయాన్ని నాలుగు బాగాలు చేసి ధార్మిక కార్యక్రమాలకు వాడాలని, ఏ భాగం ఎందుకు వాడాలో కూడా దాన పత్రంలో స్పష్టం చేశారు.గోవింద రాజులు ట్రస్టుకు సంబంధించిన భూముల్ని లీజుకు తీసుకున్న వారి వారసుడు పదేళ్ల క్రితమే ఈ భూముల్ని తనఖా పెట్టి రూ.100కోట్ల రుణాన్ని తీసుకుని వాటిని చెల్లించలేదు.వడ్డీలతో కలిపి రుణమొత్తం భారీగా పెరిగింది. ఈ క్రమంలో గోవింద రాజు ట్రస్టును శ్రీ గోవింద రాజు ట్రస్టు పేరుతో దేవాదాయ శాఖను ప్రతివాదిగా చేర్చకుండా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనికి విజయవాడకు చెందిన ఓ పార్టీ ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ మంత్రి ఒకరు సహకరించినట్టు తెలుస్తోంది.అసలైన ట్రస్టీలు ఉన్న సమయంలోనే ఆ భూముల్లో కొంత భాగాన్ని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు అప్పగించడంతో అక్కడ దశాబ్దాలుగా హైస్కూల్ నిర్వహిస్తున్నారు. స్కూల్ నిర్వహిస్తున్నభూమిని కార్పొరేషన్‌కు గతంలోనే రిజిస్ట్రేషన్ చేశారు. 5.90 ఎకరాల భూమి దేవాదాయ శాఖకు చెందినదేనని 2023లో నే విచారణాధికారి నివేదిక సమర్పించినా నాటి ప్రభుత్వం దానిని అమోదించకుండా తొక్కి పెట్టింది.భూమి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటే అసలు దొంగలు బయటపడతారు. దీంతో నివేదిక వెలుగు చూడకుండా విజయవాడకు చెందిన కీలక ప్రజాప్రతినిధులు చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపితే ప్రజాప్రతినిధులు, అధికారులకు చిక్కులు తప్పవని హిందూ ధార్మిక సంఘాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టి సారిస్తే పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూస్తాయని చెబుతున్నారు.

# బొత్సపై జనసేన ప్రత్యేక దృష్టి

విజయవాడ, ఏప్రిల్ 2 ఏపీలో ( రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలని కూటమి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే ఆ పార్టీకి కీలక నేతలు గుడ్ బై చెబుతూ వచ్చారు. పార్టీలో నెంబర్ 2 స్థాయి కలిగిన నేతలు సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడారు. గత ఐదేళ్లపాటు పదవులతో పాటు ఆ పార్టీలో గౌరవం పొందిన నేతలు సైతం ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇప్పటికే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీకి రాజీనామా చేశారు. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులను వదులుకున్నారు. విజయసాయిరెడ్డి లాంటి నేత వైసిపికి గుడ్ బై చెప్పడం ఆందోళన కలిగించే అంశమే. అయితే ఇప్పుడు తాజాగా బొత్స సత్యనారాయణ పై సైతం అనుమానపు చూపులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.వాస్తవానికి బొత్స సత్యనారాయణ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. అందుకు అనుగుణంగా బొత్స పవన్ కళ్యాణ్ ను ఎక్కడ కలిసిన ఆప్యాయంగా పలకరిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు భిన్నంగా బొత్స వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ ప్రాంగణాల్లో ఎదురుపడినప్పుడు ఆప్యాయ పలకరింతలు, ఆ లింగనాలు చేసుకుంటున్నారు. దీంతో ఏదో జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ సైతం బొత్స విషయంలో పార్టీ శ్రేణులకు చర్చలు జరిపినట్లు ప్రచారం సాగుతోంది. బొత్సను పార్టీలోకి తెస్తే ఎలా ఉంటుంది అని పార్టీ శ్రేణుల అభిప్రాయాన్ని సేకరించినట్లు సమాచారం. అయితే జనసేన నాయకుల నుంచి సానుకూలత రావడంతో పవన్ నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అనేక కేసులు నమోదవుతున్నాయి. కొందరు అరెస్టులు కూడా అయ్యారు. కానీ బొత్స విషయంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఆయనకు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడడం లేదు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు మంత్రిగా పనిచేశారు బొత్స. కానీ ఎన్నడు రివేంజ్ రాజకీయాలు నడపలేదన్నది ఆయనపై ఉన్న మంచి ముద్ర. అందుకే కూటమి ప్రభుత్వంలో సైతం ఆయనకు సరైన గౌరవం దక్కుతోంది.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ శాసనమండలిపక్ష నేతగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. పార్టీ తరఫున గట్టి వాయిస్ వినిపిస్తున్నారు. అటువంటి నేతను జనసేనలోకి తెచ్చుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దెబ్బతీయవచ్చని పవన్ భావిస్తున్నారట. ఉత్తరాంధ్రలో పట్టున్న నాయకుడు బొత్స. విజయనగరం జిల్లాలో అయితే నాలుగు నియోజకవర్గాలు ఆయన కుటుంబ సభ్యుల చేతిలో ఉంటాయి. మిగతా నియోజకవర్గంలో సైతం ప్రభావం చూపగలరు. ఉత్తరాంధ్రలో బలమైన తూర్పు కాపు సామాజిక వర్గంలో పట్టున్న నేత. అందుకే ఆయనను జనసేనలోకి రప్పించుకుంటే పార్టీ బలోపేతం అవుతుందని పవన్ భావిస్తున్నారట. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అమల్లోకి రిజిస్ట్రేషన్ స్లాట్స్...

తిరుపతి, ఏప్రిల్ 2, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భూమి రిజిస్ట్రేషన్లకు కొత్త ప్రక్రియను తీసుకొచ్చింది. ఇది భూముల రిజిస్ట్రేషన్ సమయంలో అమ్మేవారు, కొనుగోలు చేసేవారు ఇబ్బందులకు పరిష్కారం కానుంది. రిజిస్ట్రేషన్లలో స్లాట్ బుకింగ్ అనే కొత్త ప్రక్రియను అమలు చేస్తోంది. ఏప్రిల్ 2 నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి సౌకర్యంగా ఉంటుంది. అలాగే సమయం కూడా ఆదా అవుతోంది. మరి ముఖ్యంగా రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట గంటల తరబడి వేచి ఉండనవసరం లేదు. భూములు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వివాహ ఇతరత్రా అన్ని రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్ బుకింగ్ వ్యవస్థ అమలు కాబోతుంది. రిజిస్ట్రేషన్ చేసుకుకోవాలనుకునేవారు ముందుగానే స్లాట్ బుక్ చేసుకుంటే, ఆ తేదీనే, ఆ సమయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దీనివల్ల అలాగే కొనుగోలుదారుల, అమ్మకందారులు నచ్చిన తేదీని, నచ్చిన సమయాన్ని ఎంచుకుని తమ రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటు వచ్చింది. దీనివల్ల రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాయనవసరం లేదు. ఇప్పటికే ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తోంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రస్తుతం కృష్ణా జిల్లా కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ఈ విధానంలో రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం అయ్యాక ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్లాట్ రిజిస్ట్రేషన్లు చేస్తారు. గంటకు ఆరుగురి చొప్పున స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు. దీన్నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని ఎక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయనున్నారు. జిల్లాల్లో ఎక్కువ రద్దీ ఉండే రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఐజీఆర్ఎస్‌లో పబ్లిక్ డేటా ఎంట్రీలో స్లాట్ బుకింగ్ ఆప్షన్ ద్వారా ఇంటి వద్ద నుంచే తమకు నచ్చిన తేదీని, సమయాన్ని ఎంపిక చేసుకోవచ్చు.

ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా రిజిస్ట్రేషన్ చేస్తారు. అందుకోసం ముందు రోజుసాయంత్రం 5 గంటల లోపు స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ సౌకర్యం మొదట జిల్లా ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉంటుంది. డిమాండ్ ఆధారంగా ఆ సేవలను మండలాల్లో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు విస్తరిస్తారు. కాకపోతే సెలవు దినాల్లో రిజిస్ట్రేషన్ కోసం ఫీజు స్లాట్ బుకింగ్ ఫీజు రూ.5,000 ఉంటుంది. ప్రభుత్వ పని దినాల్లో స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఉచితంగా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. అయితే స్లాట్ బుక్ చేసుకున్న తరువాత, దాన్ని రద్దు చేసుకుంటే మాత్రం రూ.100 రుసుము వసూలు చేస్తారు. అపాయింట్‌మెంట్ (స్లాట్ బుకింగ్) సమయాన్ని మార్చాల్సిన సందర్భంలో రూ.200 రీషెడ్యూలింగ్ రుసుము వసూలు చేస్తారు. అపాయింట్‌మెంట్ సజావుగా జరిగేలా చూసుకోవడానికి అవసరమైన అన్ని పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. షెడ్యూల్ చేసిన అపాయింట్‌మెంట్‌కు కనీసం ఒక రోజు ముందు అవసరమైన రుసుమును చెల్లించాలి. అయితే ఈ విధానం అమలను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఎం.హరినారాయణ పర్యవేక్షిస్తారు. రాష్ట్ర రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్‌లు డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ ష్ట్రబిబిజూబ://తీవణతిబబితీజీబితినీని.జీజూ.ఐనీల. తిని/తిణతీబ లోకి వెళ్లాలి. అందులోని ఆన్‌లైన్ సర్వీస్‌లో డాక్యుమెంట్ ఎంట్రీ అండ్ రిజిస్ట్రేషన్ అనే ఆప్షన్ క్లిక్ చేయాలి. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు పేరును నమోదు చేయాలి. ఆ తరువాత ఓటీపీ కోసం ఈ మెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ వాటిల్లో ఏదో ఒకటి ఇవ్వాలి. అప్పుడు సెండ్ ఓటీపీ అనే బటన్ క్లిక్ చేయాలి. ఓటీపీ మన ఇచ్చిన ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్‌కి వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది. ఇప్పుడు మళ్లీ లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అందుకోసం మళ్లీ ఈ మెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ వాటిల్లో ఏదో ఒకటి ఇవ్వాలి. దానికి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేస్తే లాగిన్ అవుతుంది. అందులో పబ్లిక్ డేటా ఎంట్రీ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. అందులో బుక్ స్లాట్ అనే ఆప్షన్ క్లిక్ చేయాలి. అక్కడ అడిగిన వివరాలు, మనకు నచ్చిన సమయం నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవచ్చు. వివరాలను సమర్పించిన తరువాత, ఒక అప్లికేషన్ ఐడీ జనరేట్ అవుతుంది. ఇది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకోవడానికి పని చేస్తోంది. ఆ తరువాత వారు ఏ రిజిస్ట్రేషనో ఎంచుకోవల్సి ఉంటుంది. ధ్రువీకరణ కోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేకమైన డిజిటల్ టోకెన్ మనకు కేటాయించబడుతుంది. ప్రతి టోకెన్ ఒక ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో లింక్ చేసి ఉంటుంది. ఇది సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేటాయిస్తారు.

# ట్రంప్ అన్నంత పనిచేశారుగా...



అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్ వంటి దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని పలు సందర్భాల్లో హెచ్చరించిన డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. భారత్ సహా వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలను అమలులోకి తీసుకొచ్చారు. అమెరికా దేశ భవిష్యత్తు అమెరికన్ల చేతుల్లోనే ఉందని మరోసారి నొక్కి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలు తమపై విధిస్తున్న సుంకాల్లో తాము సగమే విధిస్తున్నాని, ఆయా దేశాలపై జాలితోనే ఇలా సగం సుంకాలు ప్రకటించినట్లు ట్రంప్ తెలిపారు. వీటిని రాయితీ టారిఫ్‌లుగా పేర్కొన్నారు. అయితే, భారత్‌పై ఇక తాము 26 శాతం మేర సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి ప్రస్తావిస్తూ మోదీ తనకు గొప్ప స్నేహితుడని, అయితే భారత్ అమెరికాతో సరైన విధంగా వ్యవహరించడం లేదన్నారు. అమెరికాపై 52 శాతం మేర సుంకాలు విధిస్తోందని మరోసారి గుర్తు చేశారు. మరోవైపు.. చైనాపై 34 శాతం మేర సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. అమెరికాకు దిగుమతి అయ్యే అన్ని దేశాల ఉత్పత్తులపై కనీసం 10 శాతం సుంకాలు ఉంటాయని ప్రకటించారు. ఉత్పత్తులపై అమెరికా ప్రతీకార సుంకాలు విధించడం వల్ల ఫార్మా, వ్యవసాయం, రసాయనాలు, మెడికల్ డివైజెస్, ఎలక్ట్రికల్, మెషినరీ వంటి కీలక రంగాలపై ప్రతికూల ప్రభావం పడనుందని నిపుణులు చెబుతున్నారు. వియత్నాం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏకంగా 46 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చెప్పారు ట్రంప్. స్విట్జర్లాండ్‌పై 31 శాతం, తైవాన్ పై 32 శాతం, బ్రిటన్ పై 10 శాతం, బ్రెజిల్ పై 10 శాతం, ఇండోనేషియాపై 32 శాతం, సింగపూర్‌పై 10 శాతం, దక్షిణాఫ్రికాపై 30 శాతం మేర ప్రతీకార సుంకాలు ప్రకటించారు. భారతదేశం నుంచి అమెరికాకు ప్రతి ఏడాది కూడా దాదాపు 18 శాతం ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి. ఈ సుంకాలు అమల్లోకి వచ్చిన తర్వాత, ఈ దిగుమతుల ధరలు పెరిగి, అమెరికా మార్కెట్‌లో వాటి పోటీదనాన్ని తగ్గించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ క్రింది రంగాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించవచ్చు. భారతదేశం ప్రపంచానికి ప్రధానంగా జనరిక్ ఔషధాలను సరఫరా చేసే దేశంగా ఉంది. అమెరికా మార్కెట్‌లో భారతీయ ఔషధ కంపెనీలు గొప్ప స్థాయిలో పోటీ చేస్తున్నాయి. అయితే 26% సుంకం వల్ల ఈ ఉత్పత్తుల ఖర్చులు పెరిగి, వాటి ధరలు ఎక్కువయ్యే అవకాశముంది. ఫలితంగా, అమెరికాలో భారత ఔషధాల అమ్మకాలు తగ్గొచ్చు. భారతదేశం అమెరికాకు భారీగా వస్త్రాలను ఎగుమతి చేస్తుంది. భారతీయ కాటన్, రేష్మి, ఇతర వస్త్ర ఉత్పత్తులు అమెరికా మార్కెట్‌లో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్నాయి. అయితే, సుంకాల కారణంగా ధరలు పెరిగితే, ఇతర దేశాల పోటీ పెరిగి, భారత వస్త్ర వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. భారతదేశం నుంచి అమెరికాకు పెద్ద మొత్తంలో ఆటో విడిభాగాలను ఎగుమతి చేస్తోంది. ఈ కొత్త సుంకాలు భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రభావితం చేసి, అమెరికాలో భారతీయ ఆటో భాగాల వినియోగాన్ని తగ్గించవచ్చు. దీనివల్ల భారతదేశ ఆటోమొబైల్ కంపెనీలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భారతదేశం నుంచి అమెరికాకు పెట్రోలియం ఉత్పత్తులు, రసాయన పదార్థాలు కూడా భారీగా ఎగుమతి అవుతున్నాయి. అయితే ఈ సుంకాల వల్ల, ఈ ఉత్పత్తులపై ఖర్చు పెరిగి, వాటి ఎగుమతికి ఆటంకం కలిగే అవకాశం ఉంది,భారతదేశం నుంచి అమెరికాకు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఐటీ సంబంధిత హార్డ్‌వేర్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగంలో ఇప్పటికే చైనా వంటి దేశాలతో పోటీ ఎక్కువగా ఉంది. ఇప్పుడు సుంకాల కారణంగా, భారత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల పోటీదనం మరింత తగ్గే అవకాశం ఉంది. భారతదేశం నుంచి అమెరికాకు ప్రతి ఏడాది ఎగుమతి అయ్యే ఉత్పత్తులు గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం మొత్తం ఎగుమతులు (వస్తువులు, సేవలు కలిపి) సుమారు 776 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో అమెరికా భారతదేశం నుంచి ఎగుమతి చేసుకునే వస్తువుల విలువ సుమారు 77.5 బిలియన్ డాలర్లు (వస్తువులు మాత్రమే). ఇది భారతదేశం మొత్తం వస్తు ఎగుమతుల్లో (సుమారు 451 బిలియన్ డాలర్లు) దాదాపు 17-18% ఉంటుంది. అంటే భారతదేశం నుంచి అమెరికాకు ప్రతి ఏడాది సుమారు 17-18% వస్తు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని చెప్పవచ్చు. ఈ ఉత్పత్తుల్లో ప్రధానంగా ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఉంటాయి. దీంతో అమెరికా భారతదేశానికి అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉంది. ఆ తర్వాత యూఏఈ, చైనా వంటి దేశాలు ఉన్నాయి. ఇక భారతదేశం విదేశాల నుంచి దిగుమతులు చేసుకునే వస్తువుల్లో అమెరికా కీలకమైన భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారత్ మొత్తం దిగుమతుల విలువ సుమారు 732 బిలియన్ డాలర్లు. ఇందులో అమెరికా నుంచి దిగుమతులు 42.12 బిలియన్ డాలర్లు, అంటే సుమారు 5.75%. అంటే, ప్రతి ఏడాది భారత్ దిగుమతులలో అమెరికా వాటా సుమారు 5-6%గా ఉంటుందిభారతదేశం అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ప్రధాన వస్తువులలో క్రూడ్ పెట్రోలియం (ముడి చమురు), బొగ్గు ఉత్పత్తులు (కోల్ బ్రికెట్స్) ,గ్యాస్ టర్బైన్స్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు ఉన్నాయి. అమెరికా భారత్‌కు ముఖ్యమైన వ్యాపార భాగస్వామిగా ఉన్నప్పటికీ, చైనా (17%), రష్యా (9%) పెద్ద వాటా కలిగి ఉండటం విశేషం. అయినప్పటికీ, అమెరికా నుంచి వచ్చే టెక్నాలజీ ఉత్పత్తులు, ఖరీదైన రత్నాలు, ఇంధన వనరులు భారత మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి.

# నేడు ప్రపంచ ఎలుకల దినోత్సవం




వినాయకుడి వాహనం. అయితేనేం.. ఇంట్లో అది చేసే అల్లరికి దాన్ని చూస్తేనే.. అంతెత్తున లేస్తారు. తిట్ల దండకం మొదలుపెడతారు. ఇక పిల్లి దాన్ని చూసిందంటే చాలు.. దాని అంతుచూసే దాకా వదలదు. మనుషులను ముప్పుతిప్పలు పెడుతున్నా.. 'మూషిక' మహారాజులను ప్రేమించే వారు , పూజించే వాళ్లు ఉన్నారు. ఇంతకీ ఏంటీ ఎలుక గోల అంటారా? ఈ రోజు ప్రపంచ ఎలుకల దినోత్సవం...

ప్రపంచంలో ప్రతిరోజు ఏదో ఓ మూల.. ఓ దినోత్సవం జరుగుతూనే ఉంటుంది. కానీ అందులో కొన్ని మాత్రమే ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకుంటాయి. ఈ 'వరల్డ్ ర్యాట్ డే' ఇప్పుడిప్పుడే ఆదరణ పొందుతోంది.

జంతుప్రేమికులతో పాటు, ఎలుకలను అల్లారుముద్దుగా పెంచుకునే వాళ్లు ర్యాట్ డే (ఏప్రిల్ 4)ను ఆనందంగా జరుపుకుంటున్నారు. ఎలుకల్లో అందంగా కనిపించే పప్పీ ర్యాట్స్‌కు ఎంతోమంది అభిమానులున్నారు. మనదేశంలో కాదు కానీ విదేశాల్లో వాటిని పెట్స్‌గా పెంచుకునే వాళ్ల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది.

మూషిక పూజలు:

రాజస్థాన్‌లోని దెష్నాక్‌లో ఉన్న కర్ణీమాత ఆలయంలో ఎలుకలను ప్రత్యేకంగా పూజిస్తారు. వాటికి ఇక్కడ మొక్కులు తీర్చడం విశేషం. ఈ గుడిలో ఎటు చూసినా వేలాది ఎలుకలు కనిపిస్తాయి. ఈ గుడికి వచ్చే భక్తులు వాటిని అమ్మవారి పిల్లలుగా భావించి ఎంతో భక్తితో పూజిస్తారు.

ర్యాట్ డే ఇలా చేసుకుంటారు:

ర్యాట్ లవర్స్.. తమ తమ పెంపుడు ఎలుకలను అందంగా ముస్తాబు చేస్తారు. వాటిని ఉంచే బోనులను కూడా అలంకరిస్తారు. ఎలుకలకు ఇష్టమైన ఆహారాన్ని ప్రిపేర్ చేస్తారు. ఇక ఎలుక ప్రేమికులంతా ఓ చోట కలుస్తారు. తమ ఎలుకలు చేసే అల్లరి గురించి ముచ్చటించుకుంటారు. కానుకలు ఇచ్చిపుచ్చుకుంటారు. సోషల్ వెబ్‌సైట్లో ర్యాట్ డే సెలబ్రేషన్స్ ఫొటోలను, అనుభూతులను తమ మిత్రులతో పంచుకుంటారు.

పద ప్రయోగం:

ఎలుక తోక తెచ్చి ఎన్నినాళ్లు ఉతికినా.. నలుపు నలుపే కానీ.. తెలుపు కాదు.

సామెతలు

పిల్లికి ఎలుక సాక్ష్యమట

పిల్లి గుడ్డిదైతే.. ఎలుక ఎక్కిరించిదట.

రక్షక ర్యాట్స్

వినాయకుడే కాదు.. తన వాహనమైన ఎలుక కూడా కాంబోడియా ప్రజల విఘ్నాలను తొలగిస్తుంది. కాంబోడియా నుంచి టాంజానియా వరకు అనేక చోట్ల మందుపాతర్లు ఉన్నాయి. కంబోడియన్ మైన్ యాక్షన్ సెంటర్ మందుపాతర్లను కనిపెట్టే పనిని మూషిక రాజుకు అప్పగించింది. ఈ రాక్షస ఎలుకలు(గెయింట్ ర్యాట్స్) వాసన చూసి మందుపాతర్లను కనిపెట్టడంలో దిట్ట. వీటికి తెలివి కూడా ఎక్కువే.. టాంజానియాలోని అపొపొ అనే ఒక ఎన్‌జీవో సంస్థ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. శిక్షణ తీసుకున్న ఎలుకల్ని మందుపాతర్లు ఉన్న ప్రదేశంలో విడిచి పెడతారు. ఆర్మర్ ధరించిన బాంబ్ స్క్వాడ్ దళాలు ఎలుకలకు పెద్ద తాడును బిగించి, వాటిని పట్టుకుని మందుపాతర్లను కనిపెట్టడానికి రంగంలోకి దిగుతాయి. ఎలుకలు మందుపాతరలు ఉన్న ప్రదేశాన్ని కనిపెట్టగానే కంబోడియన్ మైన్ యాక్షన్ సెంటర్ రంగంలోకి దిగి వాటిని నాశనం చేస్తుంది.

# వైసీపీ తాడేపల్లి ఆఫీస్ ఫర్ రెంట్...

విజయవాడ, ఏప్రిల్ 3, వైనాట్ 175. ముప్పై ఏళ్ల పాటు అధికారంలో మనమే ఉంటాం. జీవితాంతపు అధ్యక్షుడ్ని నేనే. నాకెవ్వరూ అక్కర్లేదు. నాకు నేనే రాజూ మంత్రి.. అంటూ ఇటు బంధు వర్గాన్ని అటు కార్యవర్గాన్ని లెక్కలేనట్టుగా వ్యవహరించిన వైసీపీ అధినేత జగన్ పరిస్థితి ఏంటో చెప్పడానికి ఇదొక్కటి చాలట. ఈ బిల్డింగ్ కి ఆ యాఒఖ బోర్డు పెట్టేశారు. ఇదీ ప్రస్తుతం వైసీపీ గురించి వినిపించే మాట. తాజాగా ఈ లిస్టులోకి మరో డైమండ్ లాంటి సీనొచ్చి చేరింది.. ఈ టూలెట్ బోర్డును గమనించారుగా.. ఇది సాదా సీదా బిల్డింగ్ కి వేలాడుతున్న టులెట్ బోర్డు కాదు. ఒకప్పుడు 151 సీట్లతో రాష్ట్ర రాజకీయాలనే శాసించిన ఫ్యాను పార్టీ కేంద్ర కార్యాలయంగా పని చేసిన భవనం. ఇదీ ప్రస్తుతం దీని ముందు కనిపిస్తోన్న దృశ్యం. అదేంటి అధికారంలో ఉండగా.. అంతా మాదే అన్నారుగా. ఇటు పార్టీకి పర్మినెంట్ అధ్యక్షుడ్ని నేనే అనడంతో పాటు, అటు రాష్ట్రాన్ని శాస్వతంగా పాలించేది కూడా నేనే.. అంటూ వీర ధీర శూర రేంజ్ లో పలికిన డైలాగులేమై పోయాయి? అంటూ ఒక్కొక్కరూ ఈ బోర్డు చూసినంతనే నోళ్లు నొక్కుకుంటున్నారట. 151లోంచి ఐదు ఎగిరిపోయే సరికి.. ఏకంగా ఇక్కడి నుంచి పార్టీ కూడా ఎగిరిపోయిందా? ఇదెక్కడి విడ్డూరం. ఇది దేనికి సంకేతం? అయినా పార్టీ ఆఫీసు ను కూడా కొనసాగించలేక పోతే ఎలా? దీన్నెలా అర్థం చేసుకోవాలి? వచ్చే రోజుల్లో పార్టీకి కూడా ఇలాగే టులెట్ పెట్టేస్తారన్న అర్థం రాదా.. హవ్వ హవ్వ అంటూ ఈ సీన్ చూసిన వెంటనే.. ఘాటైన వ్యాఖ్యానాలే చేస్తున్నారట. తాడేపల్లి బైపాస్ లో మెయిన్ రోడ్డుపై ఉన్న ఈ ఆఫీసు వచ్చి పోయే కార్యకర్తలతో ఎంతో కోలాహాలంగా ఉండేది. తమ తమ ఇబ్బందులు చెప్పుకునేందుకు ఇదొక వేదికగా నిలిచేది. పార్టీ ఓటమి తర్వాత వాస్తు కలసి రాలేదనో లేక అద్దె కట్టడం ఎందుకనుకున్నారో ఏమో తెలీదు కానీ.. ఇక్కడి నుంచి అధినేత జగన్ అయితే పార్టీ జెండా పీకేశారట. పార్టీ కార్యాలయం ఇక్కడి నుంచి ఖాళీ చేయించి.. క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేశారట. మరికనేం.. పార్టీ ఆఫీసైతే ఎక్కడో ఒక చోట ఉండనైతే ఉందిగా అంటూ అనుకోడానికి వీలు లేకుండా పోతోందట. కారణం ఇక్కడికి వెళ్లాలంటేనే సెక్యూరిటీ ప్రాబ్లం. ఒక వేళ వెళ్లినా తమ గోడు వినేందుకు ఏ ఒక్కరూ ఉండరన్న నిర్వేదం. ఇక్కడి నుంచి జగన్ తన పార్టీ ఆఫీసు తీసెయ్యడంతో ఈ భవనానికి టులెట్ బోర్డు పెట్టారు యజమాని. అంతే కాదు.. అద్దె కూడా బకాయి పడ్డట్టు సమాచారం. మరి అధికారంలో ఉన్న ఇన్నాళ్ల పాటు వెనకేసింది ఏమై పోయింది? కనీసం పార్టీ ఆఫీసు రెంటు కూడా కట్టకుంటే పరిస్థితేంటి? కార్యకర్తల్లోకి ఇదెలాంటి సందేశాన్ని తీసుక్కుంది? మరీ ఇంత దివాలాకోరు తనమేంటని గుసగుసలాడుతోన్నారట ఫ్యాను పార్టీ కేడర్. పార్టీ అధికారం లేక పోవడంతో ఆఫీసు రెంటు కూడా కట్టినంత స్వార్థ పరుడు జగన్. అలాంటివాడు తమకు ఇంకెలాంటి న్యాయం చేస్తారు? ఇవాళ పార్టీ ఆఫీసు తీసేశాడు. వచ్చే రోజుల్లో పార్టీ తీసెయ్యడన్న గ్యారంటీ ఏంటీ? అన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.. కార్యకర్తలు. అధికారమున్న రోజుల్లో ముప్పై ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని బీరాలు పలికిన జగన్.. నేడిలాంటి దుస్థితికి చేరుకోవడంతో ఏమనాలో అర్థం కావడం లేదట సగటు కార్యకర్తకు. ఔన్లే.. పార్టీ పేరు చూస్తే శివకుమార్ అనే ఒకరు పెట్టింది. కార్యాలయం చూస్తే అద్దెకున్నది. అంటే పార్టీ మనది కాదు. ఇక అదుండే భవనమూ మనది కాదు. ఇంకేముందిక్కడ.. ఏమున్నదన్నో.. అంటూ ఆర్ నారాయణమూర్తి పాట పాడుకుంటూ పొలోమని తిరిగెళ్లిపోతున్నారట కార్యకర్తలు..

# గులాబీ నేతల్లో కొత్త జోష్..

హైదరాబాద్, ఏప్రిల్ 3, బీఆర్ఎస్ నేతల్లో ప్రస్తుతం ఆనందం కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని భావిస్తున్నారు. అందుకే నేతలతో పాటు రోడ్డు మీదకు క్యాడర్ చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తుంది. కాంగ్రెస్ ఇచ్చి ఆరు గ్యారంటీలే తమను ఈసారి అధికారానికి తెస్తాయని నమ్ముతున్నారు. గ్యారంటీలు అందరికీ అందకపోవడంతో పాటు కేసీఆర్ తన హయాంలో అమలు చేసిన పథకాలను ఇప్పటివరకూ అమలు చేయకపోవడం తమకు ప్లస్ పాయింట్ గామారుతుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటివి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఇంత వరకూ అమలు చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని గమనించింది. జిల్లాల్లో, మండలాల్లో బీఆర్ఎస్ నేతలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఇందుకు కారణమని చెప్పారు. కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు వాగ్దానం చేయడం, ఇప్పటికే అనేక పెళ్లిళ్లు జరిగిపోవడంతో వారు తమకు రావాల్సిన డబ్బులు రాలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేక పథకాలు అమలు చేసినా అవి కొందరికే అమలుకావడం కూడా తమకు కలసి వస్తుందని నమ్ముతున్నారు ఇక హ్యాపీస్ సోషల్ మీడియాలో కూడా... దీంతో పాటు సోషల్ మీడియాలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ రెండు అడుగుల ముందే ఉంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ పోస్టులు పెడుతుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై కూడా బీఆర్ఎస్ సోషల్ మీడియాదే పైచేయిగా మారింది. దీంతో పాటు ఇటీవల కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తున్న నివేదికలు కూడా తమకు అనుకూలంగా ఉన్నాయని, తమ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా? అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగిన తర్వాత కేసీఆర్ కూడా ప్రజల్లోకి వచ్చే అవకాశముందని ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయంటున్నారు.

## స్క్రాప్ తో 500 కోట్ల ఆదాయం

హైదరాబాద్,ఏప్రిల్ 2, 2024 ఆర్థిక సంవత్స రంలో స్క్రాప్ అమ్మకం ద్వారా గతం లో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మ ధ్య రైల్వే ఆదాయం గడిచింది. రూ. 430 కోట్ల లక్ష్యాన్ని దాటి రికార్డు స్థాయిలో రూ.501.72 కోట్ల ఆదా యాన్ని పొందింది. గత ఆర్థిక సంవ త్సరంలో స్క్రాప్ అమ్మకం ద్వారా రూ.411.39 కోట్లు రాగా ఈ ఏడాది గణనీయ మార్పు కనిపించిందిఈహూ ద్వారా ఆన్ లైన్‌లో నిర్వహించిన ఈ అత్యంత పారదర్శకంగా స్క్రాప్ అమ్మకాలు సాగించినట్టు ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపా రు. ద.మ. రైల్వే మెటీరియల్స్ మేనే జ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మిషన్‌లో భాగంగా జీరో స్క్రాప్ ప్రాజెక్ట్ లక్ష్యా న్ని అమలు చేస్తోంది. ఇందులో భా గంగా తుక్కును వెంటనే గుర్తించ డంతో పాటు సాధ్యమైనంత త్వరగా ఒక ట్రక్ లోడ్ పరిమాణంలో స్క్రాప్ పేరుకుపోకుండా చర్యలు తీసుకొం టోంది. దీంతో పాటు స్క్రాప్ సామ గ్రి అమ్మకం ద్వారా ఖజానాకు ఆర్థిక వనరుగా దోహదపడుతున్నది. కేం ద్రం చేపపట్టిన స్వచ్ఛ భారత్ అభి యాన్ ప్రాజెక్టుకు కూడా ఈ స్క్రాప్ విధానం ఎంతగానో దోహదపడిం దని జీఎం తెలిపారు. ఈ ఘనత సా ధించేందుకు కారణమైన మెటీ రియ ల్స్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ బృందం చేసిన కృషిని జీఎం ప్ర శంసించారు.

## రైతుబజార్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతు బజార్ను ప్రారంభించారు.. గతంలో ఉన్న ఈరైతు బజార్ కొన్ని కారణాలవల్ల మూతపడిందని ప్రజల సౌకర్యార్థం మళ్లి ఆరైతుబజార్ను ప్రారంబించామన్నారు.. రైతులు కష్టపడి పండించిన కూరగాయలు అమ్ముకొవడానికి రైతు బజారును ప్రారంబించామన్నరు.. వివిద పనులపై ఖమ్మం నగరానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు పాత బస్టాండ్కు సమీపంలో ఈరైతుబజార్ సౌకర్యంగా ఉంటుందన్నారు.. ఈరైతుబజార్లో కేవలం పంటపండించి అమ్ముకునే రైతులకే స్థానం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు..

# 8.7 లక్షల కోట్ల ఆస్తులతో వక్ఫ్ బోర్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3, భారత్ లో అతి ఎక్కువ భూమి ఎవరి అధీనంలో ఉందో తెలుసా..? భారతీయ రైల్వే బోర్డు వద్ద..ఆ తర్వాతి స్థానం సాయుధ దళాలది.ఇక మూడో అతి పెద్ద భూస్వామిగా వక్ఫ్ బోర్డ్ ఉంది.వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసవ్వడంతో వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అసలు 1995 వక్ఫ్ చట్టంలో ఏముంది..ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలుప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.కొత్త బిల్లు వల్ల వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం పెరిగిపోతుందని, ఆ ఆస్తుల్ని క్రమక్రమంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇవి వట్టి అపోహలేనంటున్నారు కేంద్ర మంత్రులు. బిల్లుని సమగ్రంగా పరిశీలించాలంటున్నారు. ఇప్పటి వరకు వక్ఫ్ ఆస్తులు ముస్లింలలో కొంతమంది పెద్దవారి చేతుల్లో ఉన్నాయని, వాటిని పేదవారి దగ్గరకు తెచ్చేందుకే ఈ బిల్లు అని అంటున్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా వక్ఫ్ ఆస్తుల్ని అన్యాక్రాంతం చేసి వారి సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని, అలాంటి పనులకు ఇప్పుడు చెక్ పెట్టినట్టవుతుందని కేంద్రం వాదిస్తోంది.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల నమోదుకు అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 3, త్వరలో స్థానిక సంస్థల ఎన్నిక లకు నగారా మోగనుంది. ఎన్నికల సంఘం ఓటరు నమోదును నిరంతర ప్రక్రియగా చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి కటాఫ్ తేదీని ఖరారు చేసి తుది ఓటరు జాబితాను ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో ఎప్రిల్ 1 నుంచి 18 ఏళ్ళు నిండిన వారికి ఓటుగా నమోదుకు అవకాశం కల్పిస్తున్నారు.గతంలో ఓటర్ల నమోదుకు జనవరి1 తేదీ మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. సదరు తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన వారికి ఓటరుగా అర్హత లభించేది. సదరు విధానానికి స్వస్తి పలికారు. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను సైతం ప్రామాణికంగా తీసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. జాబితాలో లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఎన్నికల సంఘం ఆదేశించింది.ఏప్రిల్ లో చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి యంత్రాంగం సిద్ధమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు స్వీకరించడమే కాకుండా నమోదుకు సంబంధించిన నిబంధనలు వివరించారు. ఈ క్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త ఓటర్లను నమోదు చేయించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామం, వార్డు, డివిజన్ స్థాయిలో ఉండే ఆయా పార్టీల నాయకులు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఓట్ల నమోదుపై దృష్టి సారిస్తున్నారు.అరచేతిలోనే ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ముందుగా అధికారిక వెబ్ సైట్లోకి వెళ్లాలి. సర్వీస్ పోర్టల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. అందులో మొబైల్ నంబర్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆన్లైన్లో కొత్త ఓటుకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం, తప్పులను సరిచేసుకోవడానికి, ఓటు హక్కును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేసుకోవడానికి, జాబితాలో రెండు ఓట్లు ఉంటే ఒకదాన్ని తొలగింపు, ఇతర అంశాలకు సంబంధించి వేర్వేరుగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 కనిపిస్తాయి. వాటిలో మీకు కావాల్సిన దానిపై క్లిక్ చేసి అందులో పొందుపర్చాల్సిన వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. వివరాలు ఏఈఆర్వోకు వద్దకు వెళ్తాయి. పరిశీలించి ఆమోదిస్తారు.వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోలేని పరిస్థితుల్లో మీ వద్ద ఉన్న మొబైల్లో ఫ్బిబిజూబ: లనీబివతీబ. వఇతి. ఐనీల. తిని యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. దానిపై క్లిక్ చేయగానే పోర్టల్ ఓపెన్ అవుతుంది. కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చు. జాబితాలో పేరుందా లేదా చూసుకునే అవకాశం కల్పించారు.ఓటరు గుర్తింపు కార్డు కావాలనుకునేవారు వెబ్ సైట్ లోకి వెళ్లాలి. అందులో ఈ-ఎపిక్ కార్డు డౌన్లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి మొబైల్, ఎపిక్ కార్డు నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గుర్తింపు కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం అయితే ఓటీపీ వస్తుంది. లేకుంటే కాదు. ఫారం-8 ద్వారా ఫోన్ నంబర్ అనుసంధానం చేసుకోవచ్చు. తర్వాత గుర్తింపు కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

ఏయే ఫారం.. ఎందుకంటే...

ఫారం-6: కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఈ దరఖాస్తును పూరించాలి. ఒక ఫొటో, వయసు నిర్ధారణ పత్రం(ఎస్సెస్సీ మెమో), చిరునామా ధ్రువీకరణ ఉండే కరెంట్ బిల్లు, నల్లా బిల్లు, ఇంటి పన్ను వంటి వాటిని జతచేయాలి.

ఫారం-6ఏ: విదేశాల్లో ఉన్న వారి కోసం ప్రత్యేకంగా ఫార్మాట్ రూపొందించారు. ఎన్నారైలకు రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 నుంచి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

ఫారం-7: ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఈ ఫారంను పూరించాలి. ఓటరు మరణించినా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డా వారిని జాబితా నుంచి తొలగించాలని ఈ పారం ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.

ఫారం-8ఏ: పట్టణాల్లో చాలామంది ఒక కాలనీ నుంచి మరో కాలనీకి మారుతుంటారు. ఈ క్రమంలో ఓటు వేసేటప్పుడు ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఈ ఫారం ఉపయోగపడుతుంది. ఒక పోలింగ్ బూత్ నుంచి మరో సమీప పోలింగ్ బూత్ కు మారేందుకు దరఖాస్తు చేయాలి.ఇక ఓటరు నమోదు, ఎన్నికలకు సంబంధించి 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఫిర్యాదు కూడా చేయొచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందిస్తారు. అంతేకాకుండా ఇంటర్ నెట్ నుంచి ఈమెయిల్ ద్వారా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం 5,30337 మంది పురుషులు, 5.52.358 మంది మహిళలు, 61 ట్రాన్స్ జెండర్స్ మొత్తం 10,82,751 ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు జాబితాలో మహిళలే ఎక్కువగా నమోదయ్యారు. ఈసారి సైతం వారి సంఖ్య పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. యువత.. ఓటు నమోదుకు ముందుకు రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లు

## మరో నెల గడువు పెంచిన ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 3, లేఅవుట్ల క్రమబద్దీకరణ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. ఎల్ఆర్ఎస్ ఆదాయం, అప్లికేషన్లపై అధికారులు ప్రకటన చేశారు. ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం వచ్చిందని ప్రకటించారు. 6.87 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రాసెస్ చేశామని తెలిపారు.అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేస్తుంది. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారి 25 శాతం రాయితీ కూడా కల్పించింది. ఎల్ఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాగా మరో నెల రోజుల పాటు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించారు

ఎల్ఆర్ఎస్ వివరాలు

మున్సిపాలిటీలలో మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 15.27 లక్షలు

రిజెక్ట్ అయిన దరఖాస్తులు- 15,894

ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 6.87 లక్షలు

ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు- 8.65 లక్షలు

ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు- 2.6 లక్షలు

ప్రొసీడింగ్స్ ఇచ్చిన దరఖాస్తులు- 58,032

రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆశించినంత మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్న మేర స్పందన కూడా రాలేదు. దీనిలో భాగంగానే.. మరో సారి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించింది.ఇప్పటి వరకు 4 లక్షల మంది దరఖాస్తుదారులు రూ.1200 కోట్ల వరకు ఫీజు చెల్లించారు.

పథకం అమలు తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు కూడా ఎదురయ్యాయి. దీనిని అధికారులు పరిష్కరించేలోపే గడువు తేదీ సమీపించింది. దీంతో వరుసగా ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో చివరి రెండు రోజులు కార్యకలాపాలు సాగలేదు. ఈ నేపథ్యంలో గడువు పొడిగించాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తడంతో.. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఓటీఎస్‌ను మరో నెల రోజులు పొడిగించింది.2024-25 ఆర్థిక సంవత్సరం చివరి రోజున అంటే మార్చి 31న 43,700 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీజు చెల్లించారు. ఆ ఒక్క రోజే ఫీజు కింద దాదాపు రూ.124 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు అధికారాలు తెలిపారు. అయితే ఈ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 1వ తేదీన కూడా ఎల్ఆర్ఎస్ కింద ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీని వర్తింపజేశారు.ఇదిలా ఉంటే లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) గడువు మార్చి 31తో ముగిసింది. దీంతో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈసారి గడువు పెంచినప్పటికీ ఫీజులో రాయితీ 25 శాతం కాకుండా తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎల్ఆర్ఎస్ స్కీమ్ 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది.

గత ఉత్తర్వుల ఆధారంగా దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీతో ఫీజు చెల్లించేందుకు ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.ఈ పథకం అమలులో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. అధికారులు వీటిని పరిష్కరించే లోపు గడువు సమయం ముగిసింది. దీంతో గడువు పొడిగించాలని వినతులు వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ పలువురు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ ఓటీఎస్ గడువును ఏప్రిల్ చివరి వరకూ పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

దీంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో రెవెన్యూ రాకపోవటంతో గడువు మరోసారి పొడగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని పరిమితులతో గడువు మరోసారి పొడిగించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇన్ స్టంట్ బీర్ కేఫ్ లు...

హైదరాబాద్, ఏప్రిల్ 2, లంగాణ ప్రభుత్వానికి 11 ఏళ్లుగా మద్యం అమ్మకాలు మంచి ఆదాయమార్గంగా మారాయి. దీంతో ఎంత తాగితే అంత మంచిది అన్నట్లు పాలకులు కూడా మద్యం షాపులు పెంచుతున్నారు. అన్నిరకాల మద్యం అందుబాటులో ఉంచుతున్నారు. ఇక వేసవిలో బీర్ల ధరలు పెంచుతూ వస్తున్నాయి. దీంతో మద్యం అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. ఇక తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలిస్తోందని సమాచారం. ఈ ఆలోచన ఇన్‌స్టంట్ కాఫీ షాపుల తరహాలో ఉంటుం., అంటే వినియోగదారులు త్వరగా బీర్‌ను పొందే విధంగా ఈ కేఫ్‌లు రూపొందించబడతాయి. ఈ పథకం ద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవాలని భావిస్తోంది, ఎందుకంటే తెలంగాణలో బీర్ వినియోగం చాలా ఎక్కువగా ఉంది. నెలకు 45 లక్షల నుంచి 55 లక్షల కేసుల బీర్ అమ్ముడవుతుందని అధికారిక డేటా చెబుతోంది.ఈ కేఫ్‌లు సాధారణంగా రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇవి మైక్రో బ్రూవరీలకు భిన్నంగా ఉంటాయి. మైక్రో బ్రూవరీలు బీర్‌ను ఉత్పత్తి చేస్తాయి, కానీ ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు డ్రాఫ్ట్ బీర్‌ను వేగంగా సరఫరా చేయడంపై దృష్టి సారిస్తాయి. ఈ కేఫ్‌లు యువత మరియు బీర్ ప్రియులను ఆకర్షించేలా ఆధునిక వాతావరణంతో రూపొందించబడతాయని అంచనా. అలాగే, ఈ కేఫ్‌లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఉపాధి అవకాశాలు, ఆతిథ్య రంగంలో వృద్ధి వంటి ప్రయోజనాలను తీసుకురావచ్చు.

2025 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం బీర్ ధరలను 15% పెంచింది. దీనివల్ల ఒక బాటిల్ ధర సుమారు రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగింది. ఈ నేపథ్యంలో ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు వస్తే, ధరలు సరసమైన స్థాయిలో ఉంచే అవకాశం ఉంది, తద్వారా ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షించవచ్చు. అయితే, ఈ కేఫ్‌ల ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

? తెలంగాణలో ఇప్పటికే 9 డిస్టిలరీలు, 6 బీర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, 51 కంపెనీలు 1,031 రకాల లిక్కర్ మరియు బీర్‌లను విక్రయిస్తున్నాయి.

? రాష్ట్రంలో 2,620 లిక్కర్ షాపులు, 1,117 బార్‌లు, పబ్‌లు ఉన్నాయి, ఇవి ఏటా రూ.36 వేల నుంచి రూ.40 వేల కోట్ల ఎక్సైజ్ రెవెన్యూను రాష్ట్రానికి అందిస్తున్నాయి.

? ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు వస్తే, వీటిలో స్థానికంగా తయారైన 50 బీర్ బ్రాండ్‌లు మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే 36 బ్రాండ్‌లు అందుబాటులో ఉండవచ్చు.

# ఫార్మా సీటికోసం సర్వే



యాచారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఫార్మాసిటీకి సేకరించిన అసైన్డ్, పట్టా భూములను అధికారులు సర్వే చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా శాంతియుతం గా నచ్చజెప్పి సేకరించిన భూములను సర్వే చేసి, ఫెన్సింగ్ వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. 40 నుంచి 60 రోజుల్లోపు సర్వే పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. యాచారం తహసీల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో ఇద్దరు ఆర్ ఐలు, ఇద్దరు సర్వేయర్లు, మరో ఆరుగురు రెవెన్యూ, టీజీఐఐసీ సిబ్బంది సర్వేలో పాల్గొన నున్నారు. వీరే కాక ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనం త్రెడ్డితో పాటు ఏసీపీ కేపీవీ రాజు ఇతర ఉన్నతా ధికారుల బృందం సైతం సర్వే, ఫెన్సింగ్ వేసే విషయంలో భాగస్వాములు కానున్నారు. ఎలాంటి అవాంచనీయా సంఘటనలు కాకుండా పోలీసులు పెద్ద ఎత్తున మొహరించారు.

# ఎయిమ్స్ అభివృద్ధికై పెమ్మసాని అడుగులు

## ఆస్పత్రి మౌలిక సదుపాయాలను పెంచాలి

## 1,054 పోస్టులను మంజూరు చేయాలి

## కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కు వివరించిన పెమ్మసాని

## ఎయిమ్స్ కు ఏటా రూ. 250 కోట్లు కేంద్రం నుంచి అదనంగా అందే అవకాశం పెమ్మసాని

గుంటూరు:ఆచరణలో మెలకువ, మాటకు కట్టుబడే నిబద్ధత కలిగిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తన నెక్స్ట్ డెవలప్మెంట్ టార్గెట్ ను ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ (ఎయిమ్స్) వైపు గురి పెట్టారు. ఆర్ఓబి, రహదారులు, గుంటూరు ఛానల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను నెలల వ్యవధిలోనే గుంటూరుకు సాధించుకు వచ్చిన ఆయన ఇప్పుడు తన లక్ష్యాన్ని ఎయిమ్స్ హాస్పిటల్ అభివృద్ధి వైపు మళ్ళించారు.

ఎయిమ్స్ సామర్థ్యాన్ని పెంచే విధంగా 1,054 పోస్టులను భర్తీ చేయడంతో పాటు పలు మౌలిక సదుపాయాల కల్పనను కోరుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ నిర్మల సీతారామన్ గారిని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని బుధవారం ఢిల్లీ కార్యాలయంలో కలిసి వివరించారు. ప్రతిపాదనలను సావధానంగా ఆలకించిన తరువాత ఆమె సుముఖంగా స్పందించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ ఈ ప్రయత్నం ద్వారా ఏటా సుమారు రూ. 250 కోట్లను ఎయిమ్స్ కు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం అదనంగా భరిస్తుందని తెలిపారు.

# సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హెచ్ సీ యూ లో హైకోర్టు రిజిస్ట్రార్ పర్యటన

## రిజిస్ట్రార్ రావడంతో బారికేడ్లు తొలగింపు

## జేసీబీల పని నిలుపుదల ,రిజిస్ట్రార్ వెళ్లిపోయాక మళ్ళీ యథాస్థితి

## బారీగా మోహరించిన పోలీసులు ,పోలీసుల వలయంలో విశ్వవిద్యాలయం.

గచ్చిబౌలి : ఇవాళ ఉదయం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హెచ్ సీయూ లో పర్యటించిన హైకోర్టు రిజిస్ట్రార్ దాదాపుగా ఐదు కిలోమీటర్లు కాలినడకన పర్యటించి మొత్తం వివరాలు సేకరించారు. అంతకు ముందు బారీగా బారికేడ్లతో విద్యార్థులను ఈస్ట్ క్యాంపస్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు రిజిస్ట్రార్ రాకతో వాటిని తొలగించారు, జే సీబీ లు సైతం మాయమయ్యాయి. రిజిస్ట్రార్ ను కలిసి విద్యార్థి సంఘాల నాయకులు , ప్రొఫెసర్లు కలిసి మొత్తం ప్రభుత్వం ధ్వంసం చేసిన ప్రదేశాన్ని చూపించారు. రిజిస్టర్ సైతం ఓపికగా అన్ని విషయాలను నోట్ చేసుకున్నారు. రిజిస్ట్రార్ వెళ్లగానే పోలీసులు తిరిగి ప్రదేశాన్ని చుట్టుముట్టి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇవాళ హైకోర్టు 7 వ తేదీ వరకు స్టే పొడిగించిన విషయం తెలిసిందే.

# అదిలాబాద్ లో కొత్త విమానాశ్రయం

అదిలాబాద్,ఏప్రిల్ 2 తెలంగాణలో మరో కొత్త విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్ జిల్లాలో కొత్త ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర కార్యకలాపాల కోసం అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ అభ్యర్థనను పరిశీలించిన తర్వాత.. భారత వైమానిక దళం పౌర విమాన కార్యకలాపాలను అనుమతించడానికి అంగీకరించింది. అంతే కాకుండా.. ఆ ప్రదేశంలో శిక్షణా సంస్థను ఏర్పాటు చేయడానికి భవిష్యత్తు ప్రణాళికలను కూడా పరిశీలిస్తోంది.తెలంగాణ ప్రభుత్వ రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాసిన అధికారిక లేఖలో.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఎయిర్‌ఫీల్డ్‌ను జాయింట్-యూజర్ విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సూచించింది. దీని వలన ౦౦ఎ సివిల్ టెర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్, సహాయక మౌలిక సదుపాయాల కోసం పక్కనే ఉన్న భూమిని సేకరించాల్సి ఉంటుంది. నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయడానికి వివరణాత్మక ప్రతిపాదనను సమర్పించాలనికి సూచించబడింది.ఈ ఆమోదంతో.. విమానాశ్రయం వాయుసేన అవసరాలకు అనుగుణంగా ఉపయోగించబడే అవకాశాలు పెరగనున్నాయి. అంతే కాకుండా.. ఈ విమానాశ్రయం మరింత అభివృద్ధి చెందడానికి.. అవసరమైన మౌలిక సదుపాయాలు అందించబడతాయి. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర విమానయానంతో పాటు.. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం దీని కోసం ప్రత్యేక ప్రణాళిక కూడా సిద్ధం చేస్తోంది. నూతన టర్మినల్ నిర్మాణం, విమానాల నిలిపివేత, నియంత్రణ టవర్ వంటి నిర్మాణాలు.. ప్రయాణికుల కోసం ఆధునిక ఫెసిలిటీల కల్పన వంటి ఏర్పాట్లు చేయనున్నారు.ఈ పనులన్నీ త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఆదిలాబాద్ ప్రాంతం అనేక విధాలుగా ప్రయోజనాలు పొందనుంది. అలాగే ఇక్కడి స్థానిక ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడనున్నాయి. భూముల ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉంది. ఇప్పటి వరకు అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం.. హైదరాబాద్ వంటి ప్రాంతాలతో పోటీ పడనుంది.కొత్త ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలకు భారత వాయు సేన అనుమతి మంజూరు చేయడం గర్వకారణం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో అంతక ముందు.. మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు అనుమతులు సాధించిన ప్రభుత్వం.. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. తెలంగాణలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు తెచ్చుకోవడం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అద్భుత కృషికి నిదర్శనం అన్నారు. విమానాశ్రయం కోసం ఆర్అం డ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులకు లేఖ రాయగా బుధవారం అక్కడి నుంచి సమాధానం వచ్చింది.ఆదిలాబాద్‌లో పౌరవిమా నాశ్రయానికి అనుమతి నేపథ్యంలో అక్కడ భవిష్యత్తులో ఎయిర్‌ఫోర్స్ ట్రెయినింగ్ సెం టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ సనప్ బాజీరావు రామ్‌నాథ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర విమానయానం, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జా యింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు.

మరోవైపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ఆదిలాబాద్ జి ల్లా ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలకు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి ధన్యవాదాలు తెలిపారు.

# పట్టా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్



తాడేపల్లి: ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇళ్ళ పట్టా అందజేసారు. మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. గురువారం మంత్రి మొదటి పట్టా పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో జేసిబి పాలన చూశాం. రాష్ట్రంలో ఎన్డీఏ పాలనలో మొదటి ఇళ్ల పట్టా ఉండవల్లి గ్రామంలో ఇవ్వడం జరిగింది. ప్రజలు తాము నివసిస్తున్న చోటే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ఆనాడు కోరారు. కోరిన విధంగానే బట్టలు పెట్టీ పసుపుకుంకుమతో ఇళ్ళ పట్టాలు ఇస్తున్నాం. 2019 నుంచి 2024 వరకు సొంత నిధులతో మంగళగిరిలో 26 రకాల కార్యక్రమాలు చేపట్టాను. గడచిన ఎన్నికల్లో మంగళగిరిలో చరిత్ర తిరగరాసీ గెలిచానని అన్నారు.ఇండియాలోనే గొప్పగా మంగళగిరినీ అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నా లక్ష్యం ఒక్కటే ఏపిలోనే అన్నీ రంగాల్లో మంగళగిరి మొదటి స్థానంలో ఉండాలి. హిందూపురంలా మంగళగిరిని టీడీపీకి కంచుకోటలా తయారు చేస్తా. నేను మంగళగిరిలో గెలిస్తే ఇళ్లు పికేస్తాను అని ప్రచారం చేశారు.. కానీ దానికి భిన్నంగా ఈరోజు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసి ప్రజల పట్ల మా చిత్తశుద్ధి నిరూపించుకున్నాం. విజనరికి ప్రిజనరికి చాల తేడా ఉంటుంది. చంద్రబాబు విజనరితో హైద్రాబాద్ ను అభివృద్ధి చేశారు. పేదరికం నుంచి పేదలను ధనవంతులుగా చేయడమే ఖ4 యొక్క లక్ష్యం. దుష్ప్రచారాలు చేసి ప్రాజెక్టులను అడ్డుకుంటే రెడ్ బుక్ లో పేర్లు ఎక్కుతాయ్. కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు.. జగన్ ఇంటి ముందు రోడ్డు కోసం పేదల నివాసాలు రాత్రికి రాత్రి ఖాళీ చేయించారు.రెడ్ బుక్ లో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు ఉంటాయ్.. వారికి తగిన విధంగా శిక్ష ఉంటుంది. రెడ్ బుక్ చూసి ఒకరికి గుండె పోటు, మరొకరికి చెయ్యి విరిగిందని అన్నారు. .

## విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉంది

## రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చింది : మంత్రి నారా లోకేష్



అమరావతి ఏప్రిల్ 3 ఎంటిఎంసిలో ఉన్న మిగిలిన గ్రామాలు, తాడేపల్లి, మంగళగిరి పట్టణాల్లో సిఆర్ డిఎ పరిధి కింద పనులు పూర్తి చేస్తామని ఎపిమంత్రి నారా లోకేష్ తెలిపారు. భూగర్భ డ్రెయినేజీ తాగునీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ అమరాతి మాస్టర్ ప్లాన్ కింద జరుగుతుందని అన్నారు. మంగళ గిరి నియోజక వర్గం ఉండవల్లిలో నారా లోకేష్ మాట్లాడారు.. దుగ్గిరాలకు వచ్చేసరికి ఆర్ డబ్ల్యూఎస్ కింద పనులు పూర్తవుతాయని తెలియజేశారు. అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని వెల్లడించారు. రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు.విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉందని ఎద్దేవా చేశారు. మంగళ గిరి నియోజక వర్గం ఉండవల్లిలో ' మన ఇల్లు- మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా నారా లోకేష్ అందజేశారు. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపించారు. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేశామన్నారు. స్వయంగా లబ్దిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసేలా నారా లోకేష్ ప్రణాళికలు చేపట్టారు.

## కుటుంబంపై యువకుల దాడి

మేడ్చల్ కుటుంబంపై యువకులు దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .స్థానికుల వివరాల ప్రకారం గత ఆదివారం మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో ఓ దాబా కు బండ మైలారం చెందిన యువకులు ఆహారం ఇవ్వలేదని మొత్తం కుటుంబం పై దాదాపు 30 మంది యువకులు దాడి చేశారు. అంతేకాకుండా ఆ కుటుంబంలో ఉన్న యువతి అని చూడకుండా బండరాయితో తలపై తీవ్రంగా దాడి చేశారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సిఐ సత్యనారాయణ తెలిపారు.

# సూర్జాపూర్ లో పోలీస్ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై అవగాహన

## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

## తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి




తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్జపూర్ గ్రామంలో గురువారం రోజున నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుందన్నారు. అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుందన్నారు.ఈ యొక్క గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కన్నెపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గంగారం,మండల వ్యవసాయ అధికారి సాయి,పోలీస్ సిబ్బంది,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ యూనివర్సిటీ పీఎస్ ను పరిశీలించిన ఎస్పీ



తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిటిషన్ లపై ఎలా స్పందిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిటిషన్స్ విచారించడంలో జాప్యం చేయవద్దన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిటిషన్ పై విచారించి త్వరితగతిన న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషను లోని వివిధ కేసులు సంబంధించి వాటి స్టేటస్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో అన్ని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది ఎవరెవరు ఏ విధులు నిర్వహిస్తున్నారనిఅడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు నిమిత్తం ఎక్కడకు వెళ్ళిన వారికి తప్పనిసరిగా డ్యూటీ పాస్ పోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే రవి మనోహర్ ఆచారి అదనపు ఎస్పీ శాంతి భద్రతలు, లత డిఎస్పి మహిళ మరియు తిరుపతి టౌన్, సుబ్రహ్మణ్యం సి. ఐ.డి.సి.ఆర్. బి, సాధిక్ ఆలి సీ.ఐ. స్పెషల్ బ్రాంచ్ రామయ్య సిఐ ఎస్వియు పి.ఎస్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ లో గ్యాప్ 1 రాక్ఫిల్ డ్యామ్ పనులకు శ్రీకారం



పోలవరం, ఏప్రిల్ 03: పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన గ్యాప్ 1 రాక్ఫిల్ డ్యామ్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీ పీ ఏ ), మేఘా ఇంజనీరింగ్ అండ్‌(న్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాప్ 1 రాక్ఫిల్ డ్యామ్ ను సుమారు 25 మీటర్ల ఎత్తుతో 540 మీటర్ల పొడవున నిర్మిస్తారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ, పీ పీ ఏ అధికారులు, ఎం ఏఐ ఆల్ ప్రతినిధులు మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసి ప్రాజెక్టును గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు సీఈ కే నరసింహమూర్తి, ఎస్ఈ రెడ్డి రామచంద్రరావు, ఈఈ కే బాలకృష్ణ, పీ పీ ఏ సీఈ రమేష్ కుమార్, ఎం ఈ ఐ ఎల్ జాయింట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, జీ ఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 4, 5 తేదీల్లో పిఠాపురంలో ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన

పిఠాపురం శాసన మండలి సభ్యుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు ఈ నెల 4, 5 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారు. పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ హాజరు అవుతారు.

# టీడీఆర్ బాండ్ల జారీ కోసం స్పెషల్ డ్రైవ్

అమరావతి తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీ కోసం శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళిక రూపొందించారు. శుక్రవారం ఉదయం నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత పాల్గొంటారు. టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం,ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం స్వయంగా డ్రైవ్ లో పాల్గొంటున్నారు. టీడీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని మున్సిపల్ శాఖ సూచించింది.

## హెచ్ సియు కు సంబంధించిన ఇంచు భూమిని కూడా తాము తీసుకోము

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్ ఏప్రిల్ 43 హెచ్ సియు కు సంబంధించిన ఇంచు భూమిని కూడా తాము తీసుకోమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి ఇక్కట్లు కలగకుండానే అభివృద్ధి ఉంటుందని హామీ ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూములపై వివాదం రగులుతున్న నేపథ్యంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.. ప్రభుత్వాన్ని కాపాడుతామని అన్నారు. చంద్రబాబు హయాంలో బిల్లీరావుకు కట్టబెట్టిన భూముల కేటాయింపులను రద్దు చేసి దానిపై న్యాయపోరాటం చేసినది దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఐఎంజి బోగస్ కంపెనీ చెప్పడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడారని తెలియజేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అప్పుడు స్పందించారు.. ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు పవన్: ప్రకాశ్ రాజ్






అమరావతి ఏప్రిల్ 3 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పై నటుడు ప్రకాశ్ రాజ్ విరుచుకుపడ్డాడు. ఓ ఇంటర్వ్యూలో తాజా రాజకీయాలు, జాతీయ అవార్డుల గురించి ఆయన స్పందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పుడు ప్రజా సమస్యల గురించి మాట్లాడేవారని, అధికారంలోకి వచ్చిన తరువాత వాటి గురించి అంతగా పట్టించుకోవడంలేదని చురకలంటించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా సమయం ఎందుకు వృథా చేస్తున్నారని దుయ్యబట్టారు. సనాతన ధర్మానికి తాను ఎప్పుడు వ్యతిరేకంగా లేను అని, తిరుమల లడ్డూ అనేది చాలా సున్నితమైన అంశమని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం కావడంతో చాలా జాగ్రత్త మాట్లాడాలని, రకరకాలుగా మాట్లాడుకోవడానికి సినిమా కాదు అని చురకలంటించారు. లడ్డూ తయారీలో నిజంగా కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తిరుపతి లడ్డూ విషయంలో ప్రకాశ్ రాజ్ ట్వీట్‌పై పవన్ కల్యాణ్ స్పందించిన విషయం తెలిసిందే.

## కంచ గచ్చిబౌలి భూములను ఎవరూ కొనద్దు

### బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక భూమిని తిరిగి తీసుకుంటాం




హైదరాబాద్ ఏప్రిల్ 3 బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక భూమిని తిరిగి తీసుకుంటామని అద్భుతమైన పార్క్ గా మార్చి హెచ్ సియూ కి కానుకగా ఇస్తామని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ భవన్ లో హెచ్ సియూ భూముల ఆందోళనపై కెటిఆర్ మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూములను ఎవరూ కొనద్దు అని సూచించారు. పేరుకే ప్రజాపాలన.. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎక్కడా కనిపించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గక పోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇది హైదరాబాద్ భవిష్యత్ కోసం చేస్తున్న పోరాటమని కెటిఆర్ పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా, మండల,గ్రామ స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లాకు సంబంధించి వస్తున్న దరఖాస్తులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ప్రజావాణిలో త్రాగునీరు,పోడు భూములు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు,పింఛన్లు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ తదితర అంశాలకు సంబంధించి ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి అందిన దరఖాస్తులను ఆయా ప్రాంతాల పరిధిలోని అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం మండల, సబ్ డివిజన్,జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాల్లో అందుతున్న దరఖాస్తులలో పొందుపరిచిన విషయాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో 25000 టీచర్ నియమకాలను రద్దు చేసిన సుప్రీంకోర్టు





న్యూ ఢిల్లీ ఏప్రిల్ 3 పశ్చిమ బెంగాల్లో 2016లో చేపట్టిన 25000 టీచర్ నియమకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. భారత దేశ ఉన్నత న్యాయ స్థానంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బతగిలింది. 25000 వేల టీచింగ్ నాన్ టిచింగ్ సాఫ్ట్ నియామకాలను 2024లో కోల్‌కతా హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పులో జోక్య చేసుకునేందుకు సరైన కారణాలు కనిపించడంలేదని పేర్కొంది. దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. టీచర్ల నియామక ప్రక్రియ అత్యంత కలుషితమైందని, కళంకమైనదని అభివర్ణించింది.

## ప్రవీణ్ పగడాల మరణం పై సోషల్ మీడియా దమన నీతిని ఖండిస్తున్నాం

### -బాబురావు మాజీ పోలీస్ అధికారి

ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై క్రైస్తవ సమాజంలో అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి పరిచే దిశగా ప్రభుత్వము, పోలీసు యంత్రాంగం క్రైస్తవ సమాజానికి సంతృప్తికర దిశలోనే విచారణ కొనసాగించడం హర్షనీయమని మాజీ పోలీసు ఉన్నతాధికారి బాబురావు అన్నారు. సోమాజిగూడ,ప్రెస్ క్లబ్లో అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో బాబురావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాన్ని క్రైస్తవ సమాజం ఖండిస్తుంది అని అన్నారు. మృతిచెందిన వారిపై రాక్షస ప్రవృత్తితో సోషల్ మీడియాలో దొంగ వీడియోలు పోస్ట్ చేస్తున్న వారిపై ప్రభుత్వము పోలీసు యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెంటనే ప్రవీణ్ పగడాల మృతిపై అందరికీ ఉన్న అనుమానాల నివృత్తికై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యం డీజీపీ జితేందర్

హైదరాబాద్ ప్రపంచంలో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అనే సమస్య ఆందోళనకరంగా ఉంది. మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యమని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఏఐజీ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే 100 శాతం క్యాన్సర్ నుండి జయించవచ్చు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఏడాదికి ఒకసారి ప్రతి ఒక్క మహిళ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి. హైదరాబాద్ నగరంలో ప్రపంచస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. పోలీస్ శాఖలో పని చేస్తున్న మహిళల కోసం ఈ క్యాంప్ ను ఏఐజి హాస్పిటల్ ఏర్పాటు చేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## ప్రజల ప్రయోజనాల కోసం తాము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే..

**×మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్**

**×శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి**

**×శాంతి చర్చల కమిటీకి,దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, ×జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు విజ్ఞప్తి**

హైదరాబాద్ ఏప్రిల్ 3 ప్రజల ప్రయోజనాల కోసం తాము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమేనని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరౌలి), ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యాకాండలను, నరసంహారాన్ని(జినోసైడ్) నిలిపివేయాలని , సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే తాము తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తామని వెల్లడించారు. తాము చేస్తున్న ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని శాంతి చర్చల కమిటీకి,దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు, ఆదివాసీ, దళిత సంఘాలకు, విద్యార్థియువజనులకు, పర్యావరణ కార్యకర్తలు తదితరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో, నగరాల్లో, జిల్లా, తాలూకా కేంద్రాల్లో, యూనివర్సిటీల్లో ప్రచార క్యాంపెయిన్‌ను చేపట్టాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థను కూలదోసి సమసమాజ స్థాపన కోసం పోరాడుతుంటే బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రజా పోరాటాలను నిర్మూలించడం కోసం తూర్పు, మధ్యభారతంలో కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయన్నారు.సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనల నుండి దేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతుల విముక్తి కోసం మా పార్టీ పోరాడుతుంటే ఆ పోరాటాలను అణిచివేయడానికి పట్టణాల్లో, మైదానాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుధ పోలీసు బలగాల్ని, ఎన్ఐఎ లాంటి ఇంటలిజెన్స్ ఏజెన్సీలను ఉపయోగించి పోరాడే ప్రజానీకంపై దాడులు చేస్తున్నాయని సదరు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాపక్ష మేధావులపై భీమాకోరేగావ్ కుట్ర కేసును మోపి జైళ్లో బంధించాయన్నారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో ఆదివాసీ యువతీయువకులను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకుని వారిచేతనే ఆదివాసులను హత్యలు చేయిస్తున్నాయని ప్రకటనలో వెల్లడించారు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం 'కగార్' పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలను బ్యారక్‌లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటు నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాలన్నింటా.. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయన్నారు.ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 400కు పైబడిన సంఖ్యలో తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయిల కమాండర్లను, సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేశాయన్నారు. ఇందులో 1/3 సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హత్య చేయబడ్డారన్నారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు మోపి జైళ్ల పాల్జేస్తున్నాయని వెల్లడించారు. ఈ క్రమంలో 'మధ్యభారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలి. భారత ప్రభుత్వంసిపిఐ(మావోయిస్టు) బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలి' అనే అంశంపై మార్చి 24న హైదరాబాద్‌లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించిందన్నారు. నేటి స్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును, అది శాంతి కోసం రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శాంతి చర్చల పట్ల తమ పార్టీ వైఖరిని తెలియపరుస్తూ.. పజల ప్రయోజనాల కోసం తాము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమేనని సదరు ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మైసూర్‌కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బెంగళూరు మైసూర్ ఎక్స్‌ప్రెస్‌వేలో మండ్య జిల్లా ప్రాంతానికి సమీపంలో కారును బస్సు ఢకొ?ట్టింది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. ముగ్గురిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ వారు మృతి చెందారని మండ్య జిల్లా ఎస్‌పి మల్లికార్జున్ బల్దండి తెలిపారు. ఈ ఘటనపై ఎస్‌పి మాట్లాడుతూ.. పిరియాపట్టణానికి వెళ్తుండగా ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌ను తప్పించడానికి తుబినకెరె ఎగ్జిట్ సమీపంలో డ్రైవర్ కారు వేగాన్ని తగ్గించడంతో.. వెనుక ఉన్న బస్సు దాన్ని ఢకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై మండ్య రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 3** ఇల్లందకుంట శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో విలేకరులతో మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సీతారాముల బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమవుతాయని 6 తేదీన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు అలాగే చలువ పందిళ్లను వేసినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం రోజున భక్తులకు భోజన ఏర్పాట్లను జమ్మికుంట మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులు, నూతనంగా ఏర్పాటు అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించడం జరిగిందని, నూతనంగా ఏర్పడిన సంఘాల సమన్వయంతో సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని తెలిపారు. గోదాముల నిర్వహణ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల నిర్వహణ, ఇతర సంఘ విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సహకార అధికారి మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా,,ఏప్రిల్-03(ప్రజాబలం ప్రతినిధి)**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు.గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో రేవంత్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 3:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ తో నిరుపేద ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిపోతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణం లోని 14 వ వార్డులో చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, 14 వ వార్డు కాంగ్రెస్ నాయకులు నెరువట్ల శ్రీనివాస్, ఎం.డి ఇషాక్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్, కనకం రాజు, అన్వేష్, గట్ల సారంగపాణి, సుజిత్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించిన శ్రీ చైతన్య స్కూల్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. యూకేజీ పిల్లలు ఫస్ట్ క్లాస్ వెళ్లే ప్రతి పిల్లలకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఐదవ తరగతి నుండి హైస్కూల్ కు వెళ్లేటటువంటి పిల్లలందరికీ కూడా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో కొత్త ఉత్తేజాన్ని, స్కూల్ పట్ల ప్రేమను తెలియజేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయనిసుదేశ్ కుమారి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు పాటలతో పాటు నృత్యాలతో ఆలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ అంజయ్య,, ప్రైమరీ ఇన్చార్జి ప్రవల్లిక, రజిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ హరీష్, పి ఈ టి సుధాకర్, మారుతి, ఏవో సుధీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 03 (ప్రజాబలం ప్రతినిధి)**యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో అధికారుల తో సమీక్ష సమావేశం..ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి (ప్రజా బలం) ఏప్రిల్ 03:** కూకట్పల్లి నియోజకవర్గంలోని చెరువులు ,నాళాల అభివృద్ధికి సంబంధించి గతంలో నిధులు మంజూరయ్యి పనులు ప్రారంభించిన వాటిని త్వరితగతిని పూర్తిచేసే విధంగా అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని చర్చించారు.. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇందులో భాగంగా సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థానికులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు అలాగే ఐడియల్ చెరువు నుంచి కూకట్పల్లి డిపో వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించి దానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది పతేనగర్ లోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.బోయిన్పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ విషయంలో కానీ, స్థల సేకరణ విషయంలో కానీ సమస్యలు తలెత్త కుండా అన్ని విభాగాలు సంబంధిత ఓనర్లతో చర్చించి పనులు చేపట్టాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పండాల సతీష్ గౌడ్ ,ముద్దమ్ నరసింహ యాదవ్ , పగుడాల శిరీష బాబురావు ,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ , ఎస్ ఎన్ డి పి , టౌన్ ప్లానింగ్,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 3** రాష్ట్ర స్థాయి కమిషనర్ లతో సి. డి.ఎం.ఏ. శ్రీదేవి గారు అధ్యక్షతన ఏం.సి.ఆర్.హెచ్.ఆర్.డి. హైదరాబాదు లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సి.డి.ఎం. ఏ. టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఉత్తమా ప్రతిభ కనబరుస్తున్నందున అవార్డ్ (కన్సిస్టెంట్ అచ్చివర్ అవార్డు) గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల నేతల సహకారంతో ఇంత గొప్ప ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మణికొండలో శునకాల బెడద తప్పదా



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 03 ఏప్రిల్ 2025** గుడ్ మార్నింగ్ మణికొండ లో భాగంగా గురువారం రోజున బీ.ఆర్.ఎస్ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సాయిరాం కాలనీలో సందర్శించడం జరిగినదనీ అప్పుడు స్థానిక ప్రజలు వారి ఇతిబాదలు తెలియచేస్తూ ముఖ్యంగా పై నున్న అన్ని కాలనీలకు సంబంధించిన డ్రైనేజ్ మొత్తంగా వచ్చి సాయిరామ్ కాలనీ వద్ద కలుసుకొని ముందుకు సాగుతుంన్నందు వలన ప్రతీ ఇంటి వారు వారం వారం పని కట్టుకొని డ్రైనేజ్ క్లీన్ చేయించు కొవలసి వస్తున్నదని వాపోయారు. వీధి దీపాలు గత చాలా రోజులుగా వెలుగడం లేదని పర్యవసానంగా వయోజనులు చీకట్లో క్రింద పడడం కూడా జరిగినవని, ఈ విషయమై విద్యుత్శక్తి అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినను ప్రయోజనం లేదని తెలియ జేసినారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని ఆ విషయమై నేడు పసి బాలికపై వీధి కుక్కలు దాడి చేయబోగా ప్రత్యక్షంగా చూడడం బాలికను కాపాడడం జరిగినదనీ తెలియ పరచినారు. ఎండా కాలం రాక ముందు నుండే నీటి ఎద్దడి మొదలైందని, వేళా పాలా లేకుండా కేవలం అరగంట సేపు మాత్రమే మంచి నీటి సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు తెలిపారు. మున్సిపల్ అధికారులు వీదులను శుభ్ర పరచడానికి సఫాయి కర్మచారులను వారం రోజులకు ఒక మారు పంపడం వలన వీధి మొత్తంగా చెత్తతో నిండి ఉంటున్నదని అన్నారు. ఎగుడు దిగుడు రహదారులతో ద్విచక్ర వాహన దారులు ఢీకొట్టుకుంటున్నారని తెలిపారు.




సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల మొర ఆలకించి ప్రజా సౌకర్యార్థం పనులు సక్రమముగా చేయాలని బీ.ఆర్.ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి, రాజు, మహేష్ తది తరులు డిమాండ్ చేస్తూన్నారు.

# ఎండుతున్న పంటలు మండుతున్నగుండెలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 3 (ప్రజాబలం** )సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల,ఆయా గ్రామాలలో రైతన్నలు తమ బోరు బావులు వద్ద, వరి నాట్లు సాగు చేశారు, మొదట్లో బోరు బావుల నీళ్లు బాగానే రావడంతో ఎక్కువ శాతం రైతులు వరి పంటపై దృష్టి సారించారు, కానీ వరి పంట, పొట్టకు వచ్చే దశలో, ఉన్న బోర్లు పూర్తిగా నీళ్లు పోయకపోవడంతో, తాము సాగు చేసిన వరి పంట, తమ కళ్ళ ముందే పూర్తిగా ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు, మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి, మరో పక్క లో వోల్టేజ్ తో బోరు బావుల మోటార్లు కాలిపోతున్నాయి, అయోమయ పరిస్థితిలో రైతులు, పంట సాగు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద, అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి వరి పంట సాగు చేసుకున్నామని, మొత్తం నాలుగున్నర ఎకరాలు పంట వేస్తే నాలుగు ఎకరాలు ఎండిపోయి, అర ఎకరం మాత్రమే నీళ్లు పారుతున్నాయని లో వోల్టేజ్ ప్రాబ్లంతో, రెండుసార్లు మోటర్ కాలిపోయిందని,పుల్కల్ కు చెందిన రైతు సాదక్ అలీ, కన్నీరు మున్నేరు పెడుతున్నాడు, తీరా ఆ వరిపంట పొట్టకు వచ్చే దశలోఉన్న బోరు,నీరు పోయకపోవడంతో ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి, మొక్కజొన్న, ఇతర పంటలు, తమ కళ్ళముందు ఎండిపోవడంతో, పంటలలో పశువులను మేపడం జరుగుతుందని, రైతులు కన్నీటి పర్వంతం అవుతున్నారు, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు, లేని యెడల తమకు మరణమే శరణ్యమని, రైతుల స్థానిక విలేకరుల ముందు కన్నీరు మున్నీరయ్యారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు, ఇప్పటికైనా సింగూరు ఎడమ కాలువ ద్వారా నీటిని వదిలితే కొంతమేరకు పంటలు దక్కుతాయని, ఆందోల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, వెంటనే స్పందించి, సింగూరు ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి, మమ్ములను ఆదుకోవాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు...



# దొడ్డి కొమురయ్య జయంతి

**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఏప్రిల్ 3:** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ లో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించిన స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలోముఖ్య అతిథులుగా మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతి పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జనసేన పార్టీ ఆఫీస్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి .




**కూకట్పల్లి (ప్రజబలం ) ఏప్రిల్ 03 :**ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్కరించుకొని కేపీహెచ్ బి 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ఏప్రిల్ 3 న, మరాఠా యోధుడు రాజు యుద్ధభూమిలో శౌర్యసాహసాలకు గుర్తుగా జరుపుకుంటారు అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు వీర యోధుడు. అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడు అని ,అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా పర్వత ఎలుక అని పిలుస్తారు అని అన్నారు.శివాజీ మహారాజ్‌కి రామాయణం మహాభారతం గురించి చాలా తెలుసు ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , భోగాది వెంకటేశ్వరరావు ,వేముల మహేష్ , కాలిగినీడి ప్రసాద్ ,ఆత్మూరి మోహన్ , పాదం సూర్య , మండల రమేష్ ,శేఖర్ ,మారుతి ,పులగం సుబ్బు ,వీరమహిళ యాళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి... బండి రమేష్





**కూకట్పల్లి (ప్రజాబలం) ఏప్రిల్ 03:** బాలాజీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజెక్స్ ఆయుర్వేదం హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పంచకర్మ విభాగంను ప్రారంభించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ నిర్వాహకులకు చైర్మన్ నూకతోటి నాగరాజుకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండగుల యాదగిరి , కాంగ్రెస్ యూత్ నాయకులు శివ చౌదరి, రమణ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# చిర్రకుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 3** :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం అధికారులు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లు పాల్గొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్యల ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దాల రాజయ్య, దుర్గం సుధాకర్, సంపత్ రావు, అత్తి పోశయ్య లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 03:**ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి పథకాన్ని లబ్దిదారులందరు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు.

గురువారం శామీర్‌పేట మండల పరిధిలో గల రేషన్ దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ఇంచార్జీ సివిల్ సప్లయ్ అధికారి సుగుణబాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు వున్నారు. రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయి, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు, సరుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను , తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్నసంకల్పంతో చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోని లబ్దిపొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసువెళ్లాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి తహాశీల్దార్లు సంయుక్త, సృతి, సంబంధిత అధికారులు, డీలర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

## మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 03 :** ప్రతి ఒక్కరూ సేవానిరతి, దానగుణం కలిగి ఉండాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రవీణ్ ఇంటీరియల్ వారి సహకారంతో చలివేంద్రంను అయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...వేసవికాలం లో ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం చలివేంద్రం దాత నల్లపు ప్రవీణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ఇంటీరియల్ ప్రొప్రైటర్ నల్ల ప్రవీణ్,రామ్ దేని పెద్ద వెంకటేష్, మడిపల్లి స్వామి, సీనియర్ నాయకులు రాందేని వెంకటేష్,బాణాల రమేష్,సురేష్ నాయక్,తోట రమేష్,గుత్తికొండ శ్రీధర్,చంద్రమౌళి,అడ్డూరి కాంతయ్య,అంజన్న,గురుమూర్తి, ఎగ్గడి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ఉద్యమ కెరటం దొడ్డి కొమరయ్య

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 3 (ప్రజాబలం)**ఇల్లందు నియోజకవర్గం భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు నిజాం నిరంకుశ త్వాన్ని రజాకార్లను భూస్వాములను ఎదిరించి ఆనాటి తుపాకీ తూటాలకు నేలకొరిగి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమ కెరటంగా, తొలి తెలంగాణ సూర్యుడిగా నిలిచిపోయిన వ్యక్తి కొమరయ్య అని మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి జోహార్లు అర్పించారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3వ తారీకు న నేటి జనగామ జిల్లా కడవెండి గ్రామంలో గట్టమ్మ కొండయ్య దంపతులకు జన్మించి ఆనాడు జరిగిన భూస్వామ్య జమీందారుల అరాచకాలకు కమ్యూనిస్టు పార్టీ అండన తిరుగుబాటు చేసి జాగిర్ధర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి గూ%శీ%డాల చేతిలో జరిగిన పోరాటంలో ఉద్యమాలకు ముందు ఉండి తన గుండెను ఎదురొడ్డి కేవలం 19 సంవత్సరాల వయసులో తుపాకి తూటాలకు బలి అయిన తెలంగాణ ప్రత్యేక సాధన తొలి సాయుధ పోరాట అమరవీరుడు అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఉందని, అలాంటి వీరుడు సాధించిన ఆశయంతో మనమంతా తెలంగాణ సాధించుకున్నామని, అలాంటి మహా వ్యక్తిని ఈనాడు గుర్తించి ప్రభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు పాడిపండ్ల ప్రసాద్ చింతల పెద్ద వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** :నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి,విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు.దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి,ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.



**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసులో త్వరితగతన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతోపాటు పూర్తి పారదర్శకంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెలబుల్ వారంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పి ఆదేశించారు.

సైబర్ కేసులపై దృష్టి సారించి సాంకేతికత వినియోగించుకొని కేసులను ఛేదించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో, పట్టణాలలో, ప్రజలకు, యువత సైబర్ నేరాలపై, బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ వల్ల కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, నాగేశ్వరరావు, ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరికీ రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ పాదయాత్ర



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 03 :** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశానుసారం లక్షెట్టిపేట మండలంలోని జై బాపు,,జై భీమ్,,,జైసంవిదన్,,, కార్యక్రమం లక్ష్మీపూర్ గ్రామం నుండి శాంతాపూర్ అంకత్ పల్లి, పోతపల్లి,వరకు ప్రజలందరికీ రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ పాదయాత్ర చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల అధ్యక్షులు పింగిలి రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,డిసిసి అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి,ఇంచార్జ్ ఎండి ఖలీల్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల అనిల్,మండల ఉపాధ్యక్షులు కందుల మోహన్,ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు ముత్తే చందు,మైనారిటీ మండల అధ్యక్షులు సుభాన్,వివిధ కుల సంఘ నాయకులు,గ్రామ నాయకులు కందుల లింగన్న,వెంకట స్వామి, తిరుపతి,లింగన్న,పోచ్ కుమార్,చందు,వెంకటేష్ , బానేష్ ,సత్తయ్య, చిన్నయ్య,రాజ గౌడ్ మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా నాయకురాలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో బాంబు బెదిరింపు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 03:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్కు గురువారం మెయిల్ లో బాంబు బెదిరింపు మెసేజ్ రావడంతో జిల్లా కలెక్టర్ గౌతం పోలీస్ శాఖ వారికి సమాచారం అందించారు. బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు కలెక్టరేట్ ను క్షుణ్ణంగా పరిశీలించి బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని జిల్లా కలెక్టర్ గౌతమ్ కు తెలిపారు. బాంబు బెదిరింపు పై తదుపరి విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ పోలీసులను ఆదేశించారు.




# పన్నులు వసూలలో కమిషనర్ రాజలింగుకు ప్రశంస

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 3:**మందమర్రి మునిసిపాలిటీలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను 77.35% పన్నులు వసూలు సాధించినందుకు గాను పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును ఘనంగా సత్కరించారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో పురపాలక పరిపాలన శాఖ డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు.

# దండేపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోపతి రాజయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోపతి రాజయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ రావు కరీంనగర్ చౌరస్తా చత్రపతి శివాజీ విగ్రహం వద్ద వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారిని సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,బూత్ కమిటీల నాయకులు పుట్టిన రోజు తెలియజేయడం జరిగింది.

# హెచ్ సి యు విద్యార్థి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ పరామర్శ.



**రాజన్న సిరిసిల్ల, రుద్రంగి, ( ప్రజాబలం ),** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) భూముల పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎర్రం నవీన్ అనే విద్యార్థి పై హైదరాబాద్ పోలీసులు అక్రమ కేసు పెట్టి జైలుకు పంపగా, గురువారం రోజున నవీన్ స్వగ్రామమైన రుద్రంగి గ్రామానికి సిపిఎం పార్టీ నాయకులు చేరుకొని నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ నవీన్ బెయిల్ కోసం సిపిఎం పార్టీ ప్రయత్నిస్తుందని తెలిపారు. ఆకుపచ్చని అడవులను తొలగించవద్దని విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేత లాఠీ చార్జీలు చేపిస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను మళ్ళీ రేవంత్ సర్కారు తిరిగి లాక్కోవాలని చూడడం బాధాకరమని అన్నారు. కార్పొరేట్ కంపెనీల కొమ్ముకాస్తూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టారని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని ఆపాలని, అలాగే విద్యార్థులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# హెచ్ సి యు విద్యార్థులను తప్పుదోవ పట్టించి, బిఆర్ఎస్, బిజెపి నేతలు పెనం పై రొట్టెలు కాల్చుకుంటున్నారు.

## సిరిసిల్ల ప్రెస్ మీట్ లో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ రవితేజ గౌడ్.




**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** కంచ గచ్చిబౌలి భూముల పై వివాదం సృష్టించి హెచ్ సి యు విద్యార్థులను తప్పుదోవ పట్టించి బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పెనం పై రొట్టెలు కాల్చుకుంటున్నారని పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ రవితేజ గౌడ్ అన్నారు.

పర్యావరణం గురించి కేటీఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి అనిపిస్తుంది అన్నారు.

హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని అందించే జంట జలాశయాలను కాపాడే జీవో నెంబర్ 111 నీ ఎత్తివేసి ఎకరానికి100 కోట్ల రూపాయల చొప్పున వేలం వేసిన సర్కార్ మీది కాదా అని ప్రశ్నించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మీ నియోజకవర్గంలో విచ్చలవిడిగా గుట్టలు తవ్వుతూ మట్టి మాఫియా చేసిన విధ్వంసానికి అండగా నిలిచింది ఎవరు అని ప్రశ్నించారు.

ప్రజలు, విలేకరులు నెత్తి నోరు మొత్తుకున్న రాత్రింబవళ్లు అడ్డగోలుగా మట్టి తవ్వకాలు చేపట్టింది ఎవరి అనుచరులు, ఎవరు బినామీలో కేటీఆర్ స్పష్టం చేయాలన్నారు.

అగ్రహారం ప్రధాన రోడ్డుకు ఆనుకొని పచ్చగా హరితవనంల ఉన్న గుట్టని ఎర్రటి తివాచీల మార్చింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు.

పనికిరాని కాలేశ్వరం బ్యారేజ్ కట్టి మహారాష్ట్ర, చత్తీస్గడ్ బార్డర్ లో ఎంత అడవికి నష్టం చేశారు మీకు తెలియనిది కాదు కదా అన్నారు.

మలకపేట రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎన్ని కోట్ల చెట్లు నరకారో మీకు తెలుసు కదా అన్నారు.

పర్యావరణానికి ఎంతో విధ్వంసం చేసి నేడు మసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్ కు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువే అనిపిస్తుంది అన్నారు.

మూడు విశ్వవిద్యాలయంలో చదువుకున్న వ్యక్తిగా, విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమి కబ్జాకు గురి అయితే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసు అన్నారు.

కేయూ, జేఎన్టీయూ, ఓయూలలో గత ప్రభుత్వాలలో ఎకరాల కొద్ది భూమి కబ్జా కాబడింది అన్నారు.

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఓయూ భూములను లాక్కునే ప్రయత్నం చేసి విఫలమైంది. విద్యార్థులు వ్యతిరేకిస్తున్న బలవంతంగా ఓయుకు సంబంధించిన భూమిలో నుండి రోడ్డు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.

నేడు హెచ్ సి యు కు సంబంధం లేని భూమిని ప్రభుత్వం రాష్ట్ర అవసరాల దృష్ట్యా వినియోగించదలిస్తే, అనవసరంగా రాజకీయం చేస్తున్నారన్నారు.

వాట్సాప్ యూనివర్సిటీ, బిఆర్ఎస్ స్టూడియోలలో గ్రాఫిక్ డిజైన్లు తయారు చేసి లేని నెమళ్లను, జింకలను పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేయడం సరి అయింది కాదు అన్నారు.

2024 గ్లోబల్ రిస్క్ రిపోర్టులో తప్పుడు సమాచారం మరియు సరియైన సమాచారం ఇవ్వకపోవడం ఫేక్ న్యూస్ సంబంధిత విషయంలో మన దేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. కావున నిజా నిజాలు ఏంటో నిర్ధారించుకున్నాకే ప్రజలు సోషల్ మీడియా సమాచారాన్ని ఇతరులకు షేర్ చేయాలని కోరుతున్నాను అన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలో ఎండు చూసి గోపాలం పాడుతున్నాయని, మా ప్రజా ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని ఒక పకృతి ప్రేమికుడుగా నాకు బలమైన విశ్వాసం ఉంది అన్నారు.

ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఇరుకుల అశ్విన్, స్పోక్స్ పర్సన్ భగవాన్ రాజేష్, జాయింట్ కన్వీనర్ తిరుపతి, సుహాసిని, జ్యోతి, రాకేష్, కమలాకర్, విశాల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి.

## వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ విలీన గ్రామమైన నాంపల్లి లోని5,6 వార్డులలో జై బాపు, జై భీమ్, జై సమిదాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఇన్చార్జ్ అవేజ్, వేములవాడ ఇన్చార్జి చంద్రకళ మాట్లాడుతూ బిజెపి, బి ఆర్ ఎస్ లు రాజ్యాంగాన్ని విచ్చినం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో అధికారంలోకి వచ్చి 15 నెలలవుతుందని, 15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలువేరి శ్రీనివాస్, బొజ్జ భారతి, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, పీర్ మమ్మద్, నాగుల రాము గౌడ్, పుల్కం రాజు, ముప్పిడి శ్రీధర్, కోయల్ కార్ మస్తాన్, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొలకాని రాజు, అప్పనపల్లి నరేష్, కొక్కుల బాలు, నేరెళ్ల శ్రీధర్, షాహిద్, మైలారం రాము, కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాజీపేటలో సన్న బియ్యం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు.

గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు.

మూడు పర్యాయాలుగా గెలిచినటువంటి బిజెపి ప్రభుత్వం ఇవ్వలేకపోయింది.

రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత చిలుక ప్రభాకర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తుల సమక్షంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకా ప్రభాకర్ మాట్లాడుతూ సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టు మాట్లాడే నాయకులు గత 11 సంవత్సరాల నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద వారి ఇంట్లో సన్న బియ్యం వండాలి, సన్న బియ్యంతో పేదవారి కడుపు నిండాలి, ప్రతిరోజు పేదవాని ఇంట్లో పండుగ కావాలి అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అన్నారు. సన్న బియ్యం ప్రజలకు ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యక స్రవంతి - హరి నందన్ రెడ్డి, హనుమాజీపేట గ్రామ డీలర్ రాజ్యలక్ష్మి - శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము మహేందర్, మర్రిపల్లి మల్లేశం, గ్రామ ఎస్సీ అధ్యక్షులు పసుల లక్ష్మీరాజం, వికృతి ఎల్లయ్య, చిలుక లావణ్య, ఖ్యాతంశారద, ఆరెల్లి భూమయ్య, స్వామి, బాబు, మల్లికార్జున్, పున్నం శంకరవ్వ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులకు ఘన స్వాగతం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులకు పూల మొక్కల అందించి సాదరంగా ఆహ్వానించిన వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మరియు రాజన్న ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మరియు సభ్యులు కుస్రం నీలాదేవి రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణలకు, రాజన్న ఆలయ ఈఓ కే వినోద్ రెడ్డి, మరియు వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్లు రాజన్న ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కల అందించి స్వాగతించారు. మీరు వెంట స్థానిక తహసిల్దార్ విజయప్రకాష్ రావు, ఆలయ ఏఈవో అశోక్ మరియు జిల్లా యంత్రాంగం ఉన్నారు.

# కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును గురువారం రోజున వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ ఆధ్వర్యంలో గురువారం రోజు జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య బీఆర్ఎస్ నాయకులతో సన్నాహక సమావేశాన్ని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించి, పలు కీలక అంశాలపై చర్చించారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, :పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణ ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో గురువారం పిడుగురాళ్ళ నుంచి విజయవాడ సర్వీస్ నూతన ఎక్స్ ప్రెస్ బస్సును గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. అదే విధంగా పిడుగురాళ్ళ నుండి పిన్నెల్లి గ్రామానికి పల్లె వెలుగు సర్వీసును ఎమ్మెల్యే యరపతినేని పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ ఆర్టీసీ డిపో మేనేజర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బొల్లారం గ్రామస్తుల కృతజ్ఞతలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో బోరు మోటర్ పాడైపోగా, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా కొత్త మోటార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొల్లారం గ్రామ ప్రజలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ రూరల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ పాషా మాట్లాడుతూ బొల్లారం గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, బొల్లారం గ్రామానికి బోరు మోటారు అందించాలని అధికారులను ఆదేశించారని, అధికారులు వెంటనే స్పందించి బోరు మోటర్ ను అందించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ సర్పంచి ఇరువాలా మల్లేశం, బుర్ర నారాయణ, సుద్దాల కైలాసం, మురుగం అనిల్, పరుశురాం, శ్రీనివాస్, దశరథం, రణధీర్ రెడ్డి, గోవర్ధన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com